ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 106 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 22 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :106 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 22 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# వారి సహకారంతోనే 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు చేపడుతున్నాం

- అల్లూరి జిల్లా రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరం
- ప్రారంభించిన నారా భువనేశ్వరి
- ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సేవలు అందిస్తున్నామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాంప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. "అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు" అని భువనేశ్వరి అన్నారు. ప్రజలు, దాతల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విజయవంతంట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు. "మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించాము. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం" అని భువనేశ్వరి తెలిపారు. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు.

వివరాలు 2లో..

## నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఎంపీఎల్-4 పోటీలు... ప్రారంభించిన నారా బ్రహ్మణి



- నాలుగో సీజన్ లోకి అడుగుపెట్టిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు
- ప్రారంభోత్సవానికి విచ్చేసిన నారా బ్రహ్మణి
- కాసేపు బ్యాటింగ్ చేసిన లోకేశ్ అర్ధాంగి

పెన్ పవర్ డెస్క్:గత మూడు సీజన్లులగా క్రికెట్ ప్రేమికులను అలరించిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 నేడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరిలోని నారా లోకేశ్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో ఈ టోర్నీ నిర్వహిస్తున్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన బ్రహ్మణి... అనంతరం మైదానంలోకి దిగి టోర్నీ ప్రారంభించారు. బ్యాట్ చేతపట్టి షాట్లు కొట్టారు. ఓపెనింగ్ మ్యాచ్ ను కొద్దిసేపు వీక్షించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ బాబు, టాలీవుడ్ యువ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కూడా హాజరయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను బ్రహ్మణి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

వివరాలు 2లో..




## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- జోహెన్నెస్ బర్గ్ లోని ఓ బార్ ముందు దుండగుడి ఫైరింగ్
- నడి రోడ్డుపై నిలుచుని విచక్షణారహితంగా కాల్పులు
- పది మందికి పైగా బుల్లెట్ గాయాలు.. ఈ నెలలో ఇది రెండో సంఘటన

పెన్ పవర్ డెస్క్:సౌతాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్ లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. జొహన్నెస్‌బర్గ్ శివారులోని

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

- కొండగట్టు అంజన్న క్షేత్రంలో 96 గదుల సత్రం నిర్మాణం
- పవన్ సిఫారసుతో నిధులు కేటాయించిన టీటీడీ
- దీని వల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్న బండి సంజయ్

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 96 గదుల సత్రం నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ.35.19 కోట్లు కేటాయించడం

వివరాలు 2లో..

## అన్న జగన్ కు బర్త్ డే విషెస్ తెలిపిన షర్మిల

- జగన్ పుట్టినరోజు
- రాజకీయాలకు అతీతంగా శుభాకాంక్షల వెల్లువ
- సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సోదరి షర్మిల



వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఆయన సోదరి షర్మిల జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అంటూ ఆమె తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.జగన్ (డిసెంబరు 21) పుట్టినరోజు జరుపుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా అగ్రనేతలు ఆయనకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, విజయసాయిరెడ్డి

వివరాలు 2లో..

## అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

- శాటిలైట్ ప్రొపల్షన్ ట్యాంకు నుంచి గ్యాస్ లీక్
- ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి పడిపోయిన శాటిలైట్
- మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించే అవకాశం



ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్ లింక్ ప్రాజెక్టు శాటిలైట్లలో ఒకటి అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తోంది. ఆ శాటిలైట్ లోని ప్రొపల్షన్ ట్యాంకులో ఉన్న గ్యాస్ తీవ్ర వేగంతో బయటికొచ్చేసిందని, దాంతో ఆ శాటిలైట్ ఒక్కసారిగా 4 కిలోమీటర్ల కిందికి వచ్చేసిందని స్పేస్ ఎక్స్ సంస్థ వెల్లడించింది.

వివరాలు 2లో..



## ఆర్‌ఎస్‌ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద పొరపాటు

- కోల్ కతాలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది వేడుకలు
- హాజరైన ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్
- ఆర్‌ఎస్‌ఎస్ పట్ల చాలామందిలో అపోహలు ఉన్నాయని వెల్లడి
- సంఘ్ కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని ఉద్ఘాటన
- హిందూ సమాజ శ్రేయస్సే సంఘ్ లక్ష్యమని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకల సందర్భంగా కోల్ కతాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ గురించి చాలామందిలో అపోహలు ఉన్నాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద తప్పు అని స్పష్టం చేశారు. బీజేపీలో అనేకమంది నాయకులు ఆర్ఎస్ఎస్ నుంచి వెళ్లినవాళ్లే అని, అంతమాత్రాన ఆర్ఎస్ఎస్ ను

వివరాలు 2లో..

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

- ఆరోగ్యంగా, దీర్ఘాయువుతో ఉండాలంటూ సీఎం ట్వీట్
- గవర్నర్, మంత్రి లోకేశ్ కూడా ట్విట్టర్ లో శుభాకాంక్షలు
- తెలుగు రాష్ట్రాల్లో కేక్ కటింగ్, అన్నదానం చేస్తున్న జగన్ అభిమానులు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. "వైఎస్ జగన్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

వివరాలు 2లో..

## టీడీపీ జిల్లా అధ్యక్షుల పేర్లను ప్రకటించిన చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:టీడీపీ లోక్‌సభ నియోజకవర్గ (జిల్లా) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను పార్టీ అధినేత చంద్రబా బు ఎంపిక చేశారు. ఎంపికైన నేతల పేర్ల జాబితాను టీడీపీ అధికారికంగా ప్రకటించింది. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో అంకితభావంతో కష్టపడుతున్న కార్యకర్తలకు ఈ ఎంపికలో ప్రాధాన్యం ఇచ్చినట్లు

వివరాలు 2లో..



## గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు



- మావోయిస్టులకు మద్దతిచ్చారన్న ఆరోపణలతో గాదె ఇన్నయ్య అరెస్ట్
- జనగామ జిల్లాలోని అనాథాశ్రమంలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ
- మావోయిస్టు నేత వికల్ప్ అంత్యక్రియల్లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారని అభియోగం
- ఉపా, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు
- ఎన్ఐఏ కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

వివరాలు 2లో..



## అర్ధాంగి పుట్టినరోజు సందర్భంగా మంత్రి లోకేశ్ ఎమోషనల్ ట్వీట్

- నారా బ్రహ్మణికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్
- స్ఫూర్తివంతమైన మహిళ భార్యగా దొరకడం తన అదృష్టమన్న మంత్రి
- హ్యాపీ బర్త్ డే వదినమ్మా అంటూ లోకేశ్ అభిమానుల పోస్టులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఈ రోజు సోషల్ మీడియాలో ఓ భావోద్వేగ పోస్టు పెట్టారు. తన అర్ధాంగి నారా బ్రహ్మణి పుట్టిన

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# దేశంలో పౌర చైతన్యం క్షీణిస్తున్నదా?

ప్రజాస్వామ్య వ్యవస్థ కేవలం ఎన్నికలు, ఓట్లు, ప్రభుత్వాల మార్పిడికే పరిమితం కాదు. పౌరులలో నైతిక విలువలు, బాధ్యతాయుతమైన ప్రవర్తన, సమాజంపై స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం సజీవంగా నిలుస్తుంది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, లౌకికవాదం, జాతీయ ఏకత్వం వంటి రాజ్యాంగ విలువలు సమాజంలో బలపడాలంటే అవి చిన్ననాటినుంచే పౌరుల మనసుల్లో నాటుకుపోవాలి. ఇలాంటి విలువలను తీర్చిదిద్దే ప్రధాన సాధనం సామాజిక శాస్త్రాలు. అయితే నేటి పరిస్థితుల్లో ఈ సామాజిక శాస్త్రాలు విద్యా వ్యవస్థలో, సమాజంలో క్రమంగా పక్కకు నెట్టబడుతున్నాయి. ఇది భవిష్యత్ ప్రజాస్వామ్యానికి తీవ్రమైన హెచ్చరికగా భావించాలి. సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం సమాజానికి కేవలం ఉద్యోగులు, నిపుణులను మాత్రమే ఇస్తుందిబీ బాధ్యతాయుతమైన పౌరులను కాదు. దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే విద్యా విధానంలో సామాజిక శాస్త్రాలకు మళ్లీ కేంద్ర స్థానం కల్పించడం అత్యవసరం.మన దేశం ప్రజాస్వామ్యమని గర్వంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఆ ప్రజాస్వామ్యానికి అవసరమైన పౌర చైతన్యం రోజు రోజుకు తగ్గిపోతోంది. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలు పెరిగి "నేను–నాది" అనే సంకుచిత భావన సమాజాన్ని కబళిస్తోంది. ఫలితంగా కుల, మత, ప్రాంతీయ విభేదాలు బలపడుతూ, సామాజిక అసమానతలు మరింత పెరుగుతున్నాయి. దీనివల్ల దేశాభివృద్ధే గుదిబండగా మారుతోంది. ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటి సమాజాన్ని అర్థం చేసుకునే శాస్త్రాలైన చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, భూగోళ శాస్త్రం వంటి సామాజిక శాస్త్రాలపై పెరిగిన నిర్లక్ష్యం. నేటి విద్యా వ్యవస్థలో వైద్య, ఇంజినీరింగ్, శాస్త్రసాంకేతిక, వాణిజ్య విద్యలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే సామాజిక శాస్త్రాలను రెండో స్థాయికి పరిమితం చేస్తున్నాం. సాంకేతిక నైపుణ్యం ఉన్న వారు అవసరమే కానీ, సామాజిక అవగాహన లేని వ్యక్తులతో దేశాన్ని సరైన దిశలో నడిపించడం సాధ్యం కాదు. ఓటు హక్కు ఎందుకు విలువైనది ప్రజాప్రతినిధులను ఎన్నుకునేటప్పుడు ఏ అంశాలను పరిశీలించాలి ప్రభుత్వాలు చేసే విధానాలు మన జీవితంపై ఎలా ప్రభావం చూపుతాయి పౌరులుగా మన బాధ్యతలు ఏమిటి ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత సామాజిక శాస్త్రాలదే. కానీ నేటి తరానికి ఈ అంశాలు సరిగా బోధించబడకపోవడం వల్లే ఓటు విలువ తగ్గిపోతుంది, ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో అపసవ్య ధోరణులు పెరుగుతున్నాయి. సామాజిక శాస్త్రాలను కేవలం పరీక్షల కోసమే చదివి ఉద్యోగాలు సాధిస్తే, వాటి అసలైన ఉద్దేశం నెరవేరినట్లుకాదు. చరిత్ర తెలియని తరానికి దేశ గతం అర్థం కాదు. ఆర్థిక శాస్త్రంపై అవగాహన లేనివాళ్లకు అసమానతల అసలు కారణాలు తెలియవు. పౌరశాస్త్రం తెలియకపోతే రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, విధులు స్పష్టంగా అవగతం కావు. ఫలితంగా బాధ్యత లేని పౌర సమాజం తయారవుతుంది. ఈ పరిస్థితుల్లో నైతిక ప్రవర్తన పెంపొందించే మార్గాలపై చర్చ అవసరం. ఈ సందర్భంలో చైనాలో అమలులో ఉన్న సోషల్ క్రెడిట్ స్కోర్ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా చర్చకు వచ్చింది. పౌరులు చేసే పనుల ఆధారంగా వారికి మంచి లేదా చెడు రేటింగ్ ఇస్తూ, మంచివారికి ప్రోత్సాహం, తప్పులు చేసిన వారికి పరిమితులు విధించే విధానం ఇది. సామాజిక సేవలు, రక్తదానం, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం, పేదలకు దోహదం, కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడం వంటివన్నీ క్రెడిట్ స్కోర్‌ను పెంచుతాయి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, సామాజిక బాధ్యతారాహిత్యం, తప్పుడు ప్రచారాలు వంటి చర్యలు క్రెడిట్‌ను తగ్గిస్తాయి. ఈ విధానం అక్కడ ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ, నిఘా వ్యవస్థల సహాయంతో అమలవుతోంది. అయితే భారతదేశంలో ఇలాంటి విధానం అమలు చేయాలంటే వ్యక్తిగత స్వేచ్ఛలు, రాజ్యాంగ హక్కులు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయినప్పటికీ నైతిక ప్రవర్తనకు ప్రోత్సాహం ఇచ్చే విధానాలపై కనీసం సమగ్ర చర్చ జరగడం అత్యావశ్యకం. మరింత ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ తరహా బాధ్యత ప్రమాణాలను రాజకీయ పార్టీలకు, నాయకులకు వర్తింపజేయడం. ఎన్నికల హామీలు, పాలనలో పారదర్శకత, అవినీతిపై చర్యలు, ప్రజలకు జవాబుదారీతనం వంటి అంశాలను మదింపు చేసే సోషల్ క్రెడిట్ స్కోర్ సామాజిక పరపతి విలువ (స్వతంత్ర వ్యవస్థ) పరిధిలోకి తీసుకువస్తే.. రాజకీయ అవినీతి గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. అప్పుడే ప్రజాస్వామ్య విలువలు బలపడతాయి. సామాజిక శాస్త్రాలు లేని విద్యా విధానం సమాజానికి కేవలం ఉద్యోగులు, నిపుణులను మాత్రమే ఇస్తుందిబీ బాధ్యతాయుతమైన పౌరులను కాదు. దేశ భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే విద్యా విధానంలో సామాజిక శాస్త్రాలకు మళ్లీ కేంద్ర స్థానం కల్పించడం అత్యవసరం. ప్రభుత్వాలు, విద్యావేత్తలు, మేధావులు, పౌర సమాజం కలిసి ఈ విషయాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలి. సామాజిక శాస్త్రాల పునరుజ్జీవనం లేకుండా ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం సాధ్యం కాదు. విలువలను అర్థం చేసుకుని జీవించే పౌరులే దేశాన్ని నిజమైన అర్థంలో అభివృద్ధి పథంలో నడిపించగలరు.

# గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి ఆదివారం ఉదయం చేరుకున్న ఎన్ఐఏ బృందాలు, ఆయన్ను గంటకు పైగా ప్రశ్నించి అదుపులోకి తీసుకున్నాయి. ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య మావోయిస్టు ఉద్యమానికి మద్దతుగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారని ఎన్ఐఏ ఆరోపించింది.నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు మద్దతు కల్పించడం, వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉండటం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలను పురిగొల్పడం వంటి అభియోగాలపై ఇన్నయ్యపై కేసు నమోదు చేశారు. ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 29తో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 152 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు.ఇన్నయ్యపై ఉపా కింద కేసు నమోదు కావడం ఇది మొదటిసారి కాదు. 'భారత్ బచావో' అనే సంస్థలో నాయకుడిగా ఉన్న ఆయనపై 2023లో కూడా ఇలాంటి కేసే నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్నకు నిధులు చేరవేస్తున్నారన్న ఆరోపణలతో అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఖమ్మంకు చెందిన వైద్యుడు డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్‌తో పాటు మరికొందరి పేర్లను చేర్చారు.గతంలో నక్సలైట్‌గా ఉండి, ఆ తర్వాత సామాజిక కార్యకర్తగా మారిన ఇన్నయ్య, ప్రభుత్వ విధానాలను, ముఖ్యంగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఎన్ఐఏ నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజా అరెస్టుతో మావోయిస్టు సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లపై ఎన్ఐఏ తన దృష్టిని మరింత కేంద్రీకరించినట్లు స్పష్టమవుతోంది.

# వారి సహకారంతోనే 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు చేపడుతున్నాం

- మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. "ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు" అని ఎమ్మెల్యే మిరియాల శిరీషా అన్నారు. మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలువైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ డెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.

# పవన్ కల్యాణ్ సిఫారసుతో రూ.35 కోట్లు కేటాయించడం హర్షణీయం

- మొదటి పేజీ తరువాయి

హర్షణీయమని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సిఫారసుతో ఈ నిధులు మంజూరు కావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. దీని వల్ల కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.కొండగట్టు ఆలయ అభివ ృద్ధికి గతంలో రూ.100 కోట్లు కేటాయిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అలాగే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నయా పైసా నిధులు కేటాయించకపోగా, ఆర్జిత సేవల ఛార్జీలను పెంచి భక్తులపై అదనపు భారం మోపుతోందని ఆరోపించారు.
భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ పాలకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే కొండగట్టు ఆలయానికి తగిన నిధులు కేటాయించి, అన్ని
విధాలుగా అభివ ృద్ధి చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.టీటీడీ నిధులతో నిర్మించనున్న సత్రం పూర్తయితే కొండగట్టు దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ఓ టౌన్‌షిప్‌లో ఈరోజు ఉదయం ఓ బార్ ముందు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వారు తొమ్మిది మంది చనిపోయారు. మరో పది మందికి గాయాలయ్యాయి. దుండగులు రెండు కార్లలో అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. తొలుత ఈ ఘటనలో పదిమంది చనిపోయారని ప్రకటించారు. ఆ తర్వాత మ ృతులు తొమ్మిది మంది అని స్పష్టత ఇచ్చారు.
సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, అప్పటికే దుండగులు పారిపోయారని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. కాల్పులు జరిగిన ఏరియా చుట్టుపక్కల బంగారు గనులు ఉన్నాయని, అక్కడ కార్మికులే ఎక్కువగా ఉంటారని పోలీసులు వివరించారు. కాగా, ఈ నెలలో దక్షిణాఫ్రికాలో ఇది రెండో సామూహిక కాల్పుల ఘటన. డిసెంబరు 6న ప్రిటోరియా సమీపంలో జరిగిన కాల్పుల్లో మూడేళ్ల చిన్నారిసహా 10 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# ఆర్ఎస్ఎస్ ను బీజేపీతో ముడివేయడం పెద్ద పొరపాటు

- మొదటి పేజీ తరువాయి

బీజేపీతో కలిపి చూడడం పొరపాటు అని అభిప్రాయపడ్డారు. సంఘ్ ఎవరి పట్ల విరోధభావంతో పనిచేయదని, హిందూ సమాజ ఐక్యత, సౌహార్ద్రత కోసమే పనిచేస్తుందని మోహన్ భగవత్ స్పష్టం చేశారు. చాలామందికి ఆర్ఎస్ఎస్ అనే పేరు మాత్రమే తెలుసని, కానీ ఆర్ఎస్ఎస్ ఎలాంటి కార్యకలాపాలు నిర్వర్తిస్తుందో తెలియదని అన్నారు. సంఘ్ అభివ ృద్ధి చెందడం కొందరికి నచ్చని విషయం అని వ్యాఖ్యానించారు. కేవలం హిందూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే ఆర్ఎస్ఎస్ కు ఎలాంటి రాజకీయ అజెండా లేదని భగవత్ ఉద్ఘాటించారు.

# జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద 'సిరిమల్లె శారీస్' షోరూమ్‌ను ప్రారంభించిన హీరోయిన్ సమంత




ప్రముఖ నటి సమంత ఈ రోజు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద సిరిమల్లె శారీస్ కొత్త షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఫ్యాషన్ ప్రియులు, సినీ ప్రముఖులు, మీడియా ప్రతినిధులు మరియు సమంత అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చీరలు ప్రతి అమ్మాయికి మంచి స్నేహితురాళ్లు అని అభివరి?ంచారు. ఈ సిరిమల్లె షోరూమ్ లో శారీ కలెక్షన్లు చాలా బాగున్నాయి అని తెలిపారు.
అంతేకాదు, భారతీయ హస్తకళలు మరియు చేనేత శారీల ప్రాధాన్యతను కూడా సమంత వివరించారు భారతదేశపు సంపన్న సాంస్క ృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. సిరిమల్లె శారీస్ షోరూమ్ వ్యవస్థాపకురాలు సౌజన్య మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ షోరూమ్ ప్రారంభం తమ బ్రాండ్ విస్తరణలో ఒక ముఖ్యమైన మైలురాయిగా పేర్కొన్నారు. నాణ్యత, నమ్మకం, వినియోగదారుల సంత ృప్తి పట్ల తమ నిబద్ధత కొనసాగుతుందని, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికులు మరియు సంప్రదాయాలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఇక్కడ అందుబాటులో ఉండే ప్రతి కలెక్షన్స్ కస్టమర్ అభిరుచి మేరకు తయారు చేయిస్తామని అన్నారు.

## అన్న జగన్ కు బర్త్ డే విషెస్ తెలిపిన షర్మిల

- మొదటి పేజీ తరువాయి

వంటి నేతలు జగన్ కు సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ పరమైన విభేదాలతో దూరమైన సోదరి షర్మిల... జగన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

- మొదటి పేజీ తరువాయి

మంచి ఆరోగ్యంతో దీర్ఘాయువు పొందాలని కోరుకుంటున్నా" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతో జగన్ సుదీర్ఘకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రి నారా లోకేశ్ కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ కు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. విజయసాయి రెడ్డి సోషల్ మీడియా వేదికగా జగన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా.. జగన్ పుట్టినరోజు సందర్భంగా ఇరు తెలుగు రాష్ట్రల్లో ఉన్న అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు, అన్నదానాలతో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షుల పేర్లను ప్రకటించిన చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు పేర్కొన్నారు. అభ్యర్థుల సామర్థ్యంతో పాటు సామాజిక సమీకరణాలు, సీనియారిటీ, విధేయత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు.

## అర్ధాంగి పుట్టినరోజు సందర్భంగా మంత్రి లోకేశ్ ఎమోషనల్ ట్వీట్

- మొదటి పేజీ తరువాయి

రోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. 'జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులు, చీకటి వెలుగుల్లో, కష్టనష్టాల్లో నేను ధైర్యంగా నిలబడటానికి ఒకే కారణం స్ఫూర్తివంతమైన మహిళ భార్యగా ఉండటమే.. హ్యాపీ బర్త్ డే బ్రహ్మణి' అంటూ భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. బ్రహ్మణితో కలిసి దిగిన ఫొటోను ఆయన ఈ పోస్టుకు జతచేశారు. కాగా, మంత్రి నారా లోకేశ్ అభిమానులు 'హ్యాపీ బర్త్ డే వదినమ్మా' అంటూ ఎక్స్ లో పోస్టులు పెడుతున్నారు.

## అదుపుతప్పి భూమి దిశగా దూసుకొస్తున్న స్టార్ లింక్ శాటిలైట్

- మొదటి పేజీ తరువాయి

డిసెంబరు 17 నాటికి భూమి నుంచి 418 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఈ ఉపగ్రహం... మరో వారం రోజుల్లో భూవాతావరణంలోకి ప్రవేశించి కూలిపోతుందని వివరించింది. అయితే, దీనివల్ల భూమికి ఎలాంటి ప్రమాదం లేదని, అదే సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి కూడా ఎలాంటి ముప్పు లేదని స్పేస్ ఎక్స్ స్పష్టం చేసింది. భూవాతావరణంలోకి ప్రవేశించగానే, ఆ శాటిలైట్ కాలిపోతుందని తెలిపింది. కాగా, కూలిపోతున్న స్టార్ లింక్ శాటిలైట్ శకలాలను వరల్డ్ వ్యూ–3 అనే ఉపగ్రహం 241 కిలోమీటర్ల దూరం నుంచి ఫొటోలు తీసింది.

## థాంక్యూ షర్మిలమ్మ... బర్డ్ డే విషెస్ ట్వీట్ కు జగన్ రిప్లయ్

**జగన్ పుట్టినరోజు**

**సోషల్ మీడియాలో విషెస్ వెల్లువ**

**సోదరుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షర్మిల**



వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ నేడు (డిసెంబరు 21) పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందరరేగా ఆయనకు సోషల్ మీడియాలో జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు జగన్ పుట్టినరోజును ఘనంగా జరిపాయి. కాగా, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల కూడా తన సోదరుడికి బర్త్ డే విషెస్ తెలిపారు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనసూర్తిగా కోరుకుంటున్నా అని ట్వీట్ చేశారు. షర్మిల ట్వీట్ కు జగన్ స్పందించారు. థాంక్యూ షర్మిలమ్మ అంటూ రిప్లయ్ ఇచ్చారు. జగన్ స్పందనతో వైసీపీ అభిమానులు ఆనందంతో పొంగిపోతున్నారు. గత కొంతకాలంగా జగన్, షర్మిల మధ్య విభేదాలు తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ పుట్టినరోజు సందరరేగా షర్మిల శుభాకాంక్షలు తెలపడం, జగన్ కూడా షర్మిలమ్మ అంటూ స్పందించడం అభిమానులను ఆనందానికి గురిచేసింది.

# వీరవరం గ్రామంలో పోలియో చుక్కలు వేయించిన సర్పంచ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 21:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ వీరవరం గ్రామంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ చిన్నపిల్లలకు దగ్గరుండి పోలియో చుక్కలు వేయించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు తప్పనిసరిగా పోలో చుక్కలు వేయించాలని అన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అని వ్యాఖ్యానించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# స్కిల్ కోఆర్డినేటర్ పై చర్యలు.



నైపుణ్యాభివ ృద్ధి జిల్లా అధికారిణి రోహిణి

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**అరకులోయ పెన్ పవర్ 21 :**మండల కేంద్రం స్థానిక అర్ ఐటిఐలో స్వల్ప కాలిక సాఫ్టవేర్ కోర్సులు శిక్షణ అందిస్తున్న కోఆర్డినేటర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారిని రోహిణి శనివారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పాత్రికేయులపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని. శిక్షణ కోఆర్డినేటర్ మహిళలతో అసభ్యంగా ప్రవర్తినాడని పలు పత్రికల్లో ప్రచారించిన సంగతి తెలిసిందే. నైపుణ్యాభివ ృద్ధి శిక్షణా సంస్థలో అవకతవకలు రహస్య బాగోతం పై జిల్లా నైపుణ్యాభివ ృద్ధి జిల్లా అధికారిణి ఐటీఐ కళాశాలలో విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణ అయన తప్పును తెలుసుకొని కోఆర్డినేటర్ పై బదిలీ వేటు వేశారు. పూర్తి దర్యాప్తు అనంతరం ఆయనకు తొలగిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ విషయంపై లైంగిక వేధింపులకు గురైన గిరిజన విద్యార్థినుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా
నైపుణ్యాభివృద్ధి కోఆర్డినేటర్ పై అనేకరోపణలు.
ఆగని అవినీతి!
[illegible]

# బదిలీపై వెళ్తున్న ఎస్ఐ రామక్రిషకు ఘన సన్మానం



ఎస్ఐ సేవలను కొనియాడిన పోలీసు సిబ్బంది.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 21.**బదిలీపై విజయనగరం జిల్లాకు వెళ్తున్న ముంచంగిపుట్టు మండలంలోని స్థానిక ఎస్సై జె రామక్రిష?కు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో స్టేషన్స్ సిబ్బంది, ఏపీ ఎస్పీ, సిఆర్పిఎఫ్ జవాన్లు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పెదబయలు జి.మాడుగుల ఎస్సై లు హాజరయ్యారు. ఎస్సై రామక ృష?కు స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్, ఏపీఎస్పీ, సివిల్ కానిస్టేబుల్స్ పుష్ప గుచ్ఛలిచ్చి, చిహ్నం ప్రధానం చేసి, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిఆర్పిఎఫ్, సివిల్ కానిస్టేబుల్స్, ఏపీఎస్పీ, స్టేషన్ సిబ్బంది పలువురు మాట్లాడుతూ.. సంవత్సరకాలం పాటు మండలంలో విధులు నిర్వహించినప్పటికీ ఎనలేనిక ృషి చేశారన్నారు. గంజాయి నిర్మూలన, కూంబింగ్, ప్రజా సమస్యల పరిష్కారానికి చాకచక్యంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించారని తెలిపారు. స్టేషన్ హౌస్ లో ఎటువంటి తారతమ్యత లేకుండా అందరిని కలుపుగోలుగా ఉండేవారని గుర్తు చేశారు. తదనంతరం బదిలీపై వెళు న్న ఎస్సై రామక్రిష? మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజన ప్రాంతంలో విధులు నిర్వహించడం పూర్వజన్మ సుక ృతమన్నారు. మన్య ప్రాంతంలోనీ ప్రజలు స్వఛమైన మనసు కలిగిన వారని, మండలంలోని నలుమూలల కూంబింగ్ సమయంలో మండల ప్రజల జీవనశైలి విధానాన్ని పరిశీలించానని, స్వఛమైన మనస్సు గల వారిని చెబుతూ.. భావోద్వేగానికి గురయ్యారు. అత్యంత మారుమూల అటవీ ప్రాంతంలో నివాసముంటున్న ఆదివాసులు ఇప్పటికీ అభివ ృద్ధికి నోచుకోనీ స్థితిలో బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నారని తెలిపారు. వారిని సేవా చేయటం అద ృష్టంగా భావిస్తున్నాను అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సత్సంబంధాలను ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఆయన తెలిపారు.

# చింతపల్లి లో జగన్న జన్మదిన వేడుకలు



**చింతపల్లి పెన్ పవర్, డిసెంబర్ 21:-** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను చింతపల్లి లో ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య మండల అధ్యక్షులు గణబాబు ఆధ్వర్యంలో ముందుగా కేక్ కటింగ్ చేశారు ఈ సందరరేగా కోరాబు అనూష దేవిమాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ల క్ష్యంగా పరిపాలన సాగించిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డని కొనియాడారు. రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించిన ప్రజల నాయ కుడి జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా జరు పుకోవడం గర్వకారణమని తెలిపారు. అమ్మ ఒడి, రైతు భరోసా, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాల ద్వారా పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చారని జడ్పిటిసి పోతురాజు బాలయ్యమాట్లాడుతూ.విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివ ృద్ధి బాటలో నడిపించారని పేర్కొన్నారు. వ ృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే పెన్షన్లు అందించిన విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అలాగే గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజలకు ఇంటింటికీ పాలన అందిం చారని గుర్తుచేశారు.తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల మధ్యనే ఉం టూ పాలన చేసిన నాయకుడు జగనన్న అని, భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలిచే నాయ కుడిగా ఆయనకు ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ రైతు విభాగం కార్యదర్శి భూసరి క ృష? మాజీ ఏ ఎం సి చైర్పర్సన్ జల్లి అలియా రాణి మాజీ మండల అధ్యక్షులు మోరు రవి, సాగిన గంగన్న గంగన్న పడాల్ మాజీ జిల్లా వాలంటరీ కార్యదర్శి వేమలపూడి పరమేష్ మెడికల్ బోర్డు మెంబర్ ఈశ్వరరావు పసుపులేటి సోమేశ్ నరేష్ గోపాల్ లంబసింగి మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్ సీనియర్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఐటీడీసీ -2026 నగర నాట్య సంకీర్తన

**సాంప్రదాయ కళలు ద్వారానే సనాతన ధర్మం ప్రచారం**



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 21**నటరాజ్ మ్యూజిక్ % డ% డాన్స్ అకాడమీ, డాన్స్ ఇండియా మ్యాగజైన్ సంయుక్తంగా, 21 డిసెంబర్ 2025 ఉదయం 6.00 గంటలకు విశాఖపట్నంలో "నగర నాట్య సంకీర్తన" అనే ప్రత్యేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం భారతీయ శాస్త్రీయ న ృత్యం, సంగీతం, భక్తి సంప్రదాయాలకు అంకితమైన ఘనమైన భక్తి ర్యాలీగా నిలిచింది. ఈ ర్యాలీ రామక ృష బీచ్ కాళీమాతా దేవాలయం నుండి ప్రారంభమై, అన్నమాచార్య విగ్రహం వరకు సాగింది. ర్యాలీ మార్గంలో 200 కి పైగా శాస్త్రీయ న ృత్యకారులు, సంగీతకారులు, భక్తులు కుచిపూడి, భరతనాట్యం, ఆంధ్ర నాట్యం న ృత్యాలతో పాటు భక్తి సంకీర్తనలను ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువులు కూడా ఈ ర్యాలీలో పాల్గొని, మహాకవులు, సనాతన ధర్మ భారతీయ సంప్రదాయాలకు సాక్ష్యంగా నిలిచారు. ఈ ప్రత్యేక కార్యక్రమం, జనవరి 2-4, 2026న కలాభారతి ాజ ఆడిటోరియం, విశాఖపట్నంలో జరగనున్న అంతర్జాతీయ సాంప్రదాయిక న ృత్య కాంగ్రెస్ (ఐటిడిసి-2026) కు ముందు సన్నాహక కార్యక్రమం గా నిలిచింది.

ఐటిడిసి-2026లో ప్రదర్శనలు, సెమినార్లు, డాన్స్ వర్క్‌షాప్‌లు నిర్వహించి, భారతీయ శాస్త్రీయ న ృత్య, సంగీత సంప్రదాయాలను ప్రచారం చేయడం, భారతీయ సంప్రదాయ కళలును, మహాకావ్యాలను ప్రచారం చేయడం ప్రత్యేక లక్ష్యంగా ఉంటుంది.

ఐటిడిసివ్యవస్థాపక అధ్యక్షుడు విక్రమ్ కుమార్ బి.ఆర్ మాట్లాడుతూ, "నగర నాట్య సంకీర్తన"ను ఐటిడిసి-2026 విజయానికి ఆధ్యాత్మిక, కళాత్మక ఆహ్వానంగా ఊహించామని చెప్పారు. నాట్యం, సంకీర్తన ద్వారా సాంప్రదాయిక కళల ప్రాముఖ్యత పట్ల ప్రజల్లో అవగాహన కలిగించి, యువతరం వాటిని గర్వంతో స్వీకరించాలని ఈ కార్యక్రమం ఉద్దేశించిందని ఆయన తెలిపారు.

ప్రధాన అతిథి వి.వి.రమణమూర్తి, రైటర్స్ అకాడమీ స్థాపక అధ్యక్షులు, ఈ ర్యాలీ కేవలం సాంస్క ృతిక కార్యక్రమం మాత్రమే కాకుండా, ఒక ప్రార్థనాత్మక చలనం అని అభివరి?ంచారు. కాళీమాతా దేవాలయం నుండి అన్నమాచార్య విగ్రహం వరకు భక్తి సంకీర్తనలతో నాట్యం చేయడం ద్వారా, డాన్స్ కాంగ్రెస్ విజయానికి, శాస్త్రీయ కళల విజయవంతమైన వ్యాప్తికి దైవానుగ్రహం కోసం ప్రార్థించామని ఆయన చెప్పారు.

ముఖ్య అతిథి చేతులు మీదుగా ర్యాలీ ముగింపులో, పద్మశ్రీ అవార్డు గ్రహీతల సంతకాలతో పిల్లలందరికీ సర్టిఫికెట్లను అందజేసారు. ఇది నటరాజ్ మ్యూజిక్ డ డాన్స్ అకాడమీ, డాన్స్ ఇండియా మ్యాగజైన్ సంస్థలు, విశాఖపట్నంలోని సాంస్క ృతిక సంస్థలు, నాట్య పాఠశాలలు, తల్లిదండ్రులు, కళా ప్రియుల అపార సహకారానికి క ృతజ్ఞతలు తెలిపాయి. జనవరి 2%--%4, 2026 మధ్య జరగనున్న ఐటిడి సీ-2026 ను నగరానికి ఘనమైన, ఆధ్యాత్మికంగా ఉన్నతికి తీసుకెళ్లే, సాంస్క ృతికంగా సమ ృద్ధిగా ఉండే సంఘటనగా మార్చాలని ప్రజలను ఆహ్వానించాయి.

కూచిపూడి ప్రఖ్యాత నాట్య విద్వాంసుడు: పసుమర్తి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాడ అధ్యక్షులు కన్నం వెంకటరమణ రావు, భరతనాట్యం ప్రఖ్యాత నాట్య విద్వాంసుడు: నటరాజ్ మ్యూజిక్ %డ% డాన్స్ అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి: కె.వి. లక్ష్మి, ఎస్ ఎం డి ఏ అధ్యక్షురాలు: కె. అరుణ పరమేశ్, కూచిపూడి టీచర్ భానురేఖ, అడ్వకేట్ మరియు కూచిపూడి నర్తకి భాగ్యశ్రీ బత్తిన, కూచిపూడి నాట్యచార్యులు జగన్నాథ్, సందీప్ కుమార్, మరియు ఇతర ప్రముఖ కళాకారులు పాల్గొన్నారు

# పిల్లల ప్రాణాలతో "పెద్దల" చెలగాటం



- పోలియో డ్రాప్స్ సరే మరి వారి చేతుల సంగతి ఏమిటి ?
- ఎన్ని చోట్ల తిరుగుతారో,,!డ్రాప్స్ వేసేది ఆ చేతులే,,వారి చేతులు పిల్లలకు"చేటు" కాదా !
- పల్స్ పోలియో డ్రాప్స్ వేసేందుకు పోటీ పడుతున్న నాయకులు పెద్దలు
- పెద్దలు జాగ్రత్తగా పాటించరు సిబ్బంది వారించలేరు తప్పు ఎవరిది,,!

**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 21:** ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు కుటుంబ సంక్షేమ శాఖ అన్ని ఏర్పాట్లను చేసింది,స్కూలు కాలేజీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశారు,పోలియో చుక్కల మందు కార్యక్రమాన్ని కుటుంబ సంక్షేమ స్త్రీ శిశు సంక్షేమ పురపాలక పంచాయతీరాజ్ గిరిజన సంక్షేమ రవాణా విద్యాశాఖలు సంయుక్తంగానిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం నుండి కార్యక్రమాలు ప్రారంభించారు. ఇంతవరకు బానే ఉంది

పోలియో డ్రాప్స్ వేసేందుకు ఏర్పాట్లు చేసిన తర్వాత నాయకులు వచ్చేవరకు వారి కోసం వేచి చూడడం ఒక వంతు అయితే ,! వచ్చిన నాయకులు వివిధ ప్రాంతాలలో పోలియో డ్రాప్స్ వేసి అన్ని చోట్ల తిరుగుతూ అదే చేతులతో పోలియో డ్రాప్స్ వేయడం ఎంతవరకు పిల్లలకు శ్రేయస్కరం. డ్రాప్స్ వలన పోలియో నియంత్రించవచ్చు కానీ డ్రాప్స్ వేసేవారి చేతులు ఎంతవరకు సురక్షితం అన్నది ప్రశ్న ! అధికారులు యంత్రాంగం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న నాయకులను,పెద్దలను వారించే ధైర్యం , లేకో! అవగాహన లేకో చూసి చూడనట్టు వారు వ్యవహరించడంతో,పోలియో డ్రాప్స్ చిన్నారులకు ఎంత ప్రయోజనకరమో పెద్దల చేతులు వలన అంత నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా నాయకులు పెద్దలు ప్రజాప్రతినిధులు చిన్నపిల్లలకు పోలియో డ్రాప్స్ వేసే సమయంలో తగు జాగ్రత్త తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. డ్రాప్స్ వేసే విసయంలో ఆరోగ్య శాఖ వీటిపై దృష్టి సారించాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ప్రజా ప్రతినిధులను నాయకులను పెద్దలను ప్రజలు కోరుతున్నారు.

# సింహాచలం శ్రీ స్వామివారికి దేవస్థానానికి రూ. లక్ష విరాళం



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 21 :** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న సింహాద్రినాథ శాశ్వత అన్నప్రసాద పథకానికి హైదరాబాద్‌కు చెందిన భక్తులు ఉదారంగా విరాళం అందజేశారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నం నివాసులు దుప్పలపూడి శ్రీనివాసరావు, సౌమ్య దంపతులు తమ కుమార్తె ఈష పేరున రూ. ఒక లక్ష రూపాయలను విరాళంగా సమర్పించారు. ఈ విరాళం ద్వారా స్వామివారి సన్నిధిలో భక్తులకు నిత్యం అన్నప్రసాద వితరణ నిరంతరంగా కొనసాగేందుకు తమవంతు సహకారం అందించినట్లు వారు తెలిపారు. ఈ సందరరేగా విరాళానికి సంబంధించిన శాశ్వత అన్నప్రసాద బాండ్ నెం.1822ను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్.సుజాత దాతలకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, స్వామివారి దర్శనార్థం రోజూ వేలాదిమంది భక్తులు ఆలయానికి వస్తున్నారని, వారికి నాణ్యమైన అన్నప్రసాదాన్ని నిరంతరం అందించేందుకు ఇటువంటి శాశ్వత విరాళాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. భక్తుల సహకారంతో ఈ అన్నప్రసాద పథకం మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. అలాగే, ఈ పథకంలో భాగస్వాములైన దాతల కోరిక మేరకు వారు సూచించిన ప్రత్యేక రోజున వారి పేరు మీద అన్నప్రసాద వితరణ నిర్వహించబడుతుందని ఆమె వివరించారు. ఇది దాతలకు ఆధ్యాత్మిక సంత ృప్తిని కలిగించడంతో పాటు భక్తిసేవకు మరింత ప్రోత్సాహం కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొని దాతలకు క ృతజ్ఞతలు తెలిపారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

* పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**గాజువాక :పెన్ పవర్ , డిసెంబర్ 21** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గాజువాక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు గాజువాకలోని పాత మున్సిపల్ ఆఫీసు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందరరేగా పల్లా శ్రీనివాసరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య భద్రతే రాష్ట్ర భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, పోలియో వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 5 ఏళ్లలోపు ఉన్న 54 లక్షల మందికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసేలా వైద్య–ఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇంటింటికీ తిరిగి చుక్కలు వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టారని, తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పల్లా సూచించారు

పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్లు అంకితభావంతో పనిచేస్తున్నారని పల్లా గారు అభినందించారు. వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తూర్పులో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 21**: జివీఎంసీ13 వ వార్డు వైయస్సార్సీపి కార్యాలయం వద్ద వార్డు అధ్యక్షులు ఆధ్వర్యంలో మాజీ ముఖ్య మంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందరరే గరిణీ మహిళలకు సీమంతం,పేదలకు వృద్ధులకు దుప్పట్లు చీరలు,క్రిస్టమస్ సందరరేగా పాస్టర్లకు నూతన వస్త్రాలు,స్థానిక ఆలయాల పూజారులకు వస్త్రాలను ముఖ్య అతిథి నియోజవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు,స్థానిక వైసిపి నాయకులు పంపిణీ చేశారు.

10 వ వార్డులో అధ్యక్షుడు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

12 వ వార్డులో అధ్యక్షుడు మొల్లి హేమంత్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి సమీప ప్రాంత ప్రజల తరలివచ్చారు.కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గం మొల్లిఅప్పారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.వృద్ధులకు వికలాంగులకు బియ్యం పంపిణీ చేపట్టారు. కార్యక్రమాలలో నగర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు,రాష్ట్ర అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు మాజీ రాష్ట్ర జిల్లా వివిధ కార్పొరేషన్ డైరెక్టర్ వార్డు, ముఖ్య నాయకులు ,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ద

## అంగన్వాడి టీచర్ పై మండిపడుతున్న గ్రామస్తులు.



**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 21. పెన్ పవర్.** చేస్తున్న వృత్తికి ద్రోహం చేస్తూ నిండు గరిణీల జీవితాలతో ఆడుకుంటూ ఉద్యోగం పేరుతో పై అధికారులను మోసం చేస్తున్న కొంతమంది అంగన్వాడి టీచర్లపై ప్రజలు మండిపడుతున్నారు.మండలంలో గల చినవంకధార గ్రామం అంగన్వాడి సెంటర్ కు టీచర్ సక్రమంగా రావట్లేదని చిన్నారుల తల్లిదండ్రులు పత్రిక విలేకరులకు తెలియజేస్తు నిరసన తెలిపారు.ఈ సందరరేగా బాలింత తల్లులు గరిణీలు మాట్లాడుతూ.మా ఊరి అంగన్వాడి టీచర్ అంగన్వాడి సెంటర్ కు నెలకు ఒక్కసారి మాత్రమే వస్తుందని మిగతా సమయంలో అంగన్వాడి సహాయకురాలు నడిపిస్తుందని టీచర్ ను పలుమార్లు చిన్నారుల తల్లులు గ్రామస్థులు అడిగిన నేను ప్రతిరోజు మీటింగ్ కు వెళ్తున్నాను అని చెప్తుందని అన్నారు.ఆమె రాకపోవడంతో మా పిల్లలకు పూర్తిగా అ,ఆ లు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గరిణీలకు బాలింతలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారం కూడా సరిగా అందడం లేదని వాపోతున్నారు.ప్రభుత్వాలు గరిణీల రక్తహీనత సమస్యలను దృష్టిలో పెట్టుకొని అంగన్వాడి కేంద్రాల ద్వారా వారికి పౌష్టికాహారం అందించాలని సూచిస్తున్నా కింది స్థాయి ఉద్యోగులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇంత నిర్లక్ష్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఈ నిర్లక్ష్యానికి గల ముఖ్య కారణం సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపమన్ని,అంతేకాక గిరిజన గ్రామాలలో అనేక అంగన్వాడి సెంటర్లు కూడా ఇదే పరిస్థితిఅని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి ఇక్కడ పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ పై తగిన చర్యలు తీసుకుని ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలని వారు కోరుతున్నామన్నారు.

# ఘనం గా వై సి పి అధినేత జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 21** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డి , నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందరరేగా తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల్లో కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ధీశాలి, విజనరీ అని, ఆయన చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రతీ ఇంటిలో కుటుంబ సభ్యునిగా కోట్లాది ప్రజల గుండె చప్పుడుగా మారారని అన్నారు. నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ మాట్లాడుతూ గెలుపు, ఓటములకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. 2019 నుండి 2024 వరకు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలను అభిమానులు, ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి గారు మాట్లాడుతూ పేద ప్రజలకు సుపరిపాలన అందించిన ధీరుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారని, పారిశ్రామిక ప్రగతిలో తనదైన ముద్ర వేశారని, చదువుతోనే పేద బిడ్డల తల రాత మారుతుందని నమ్ముతూ కులం, మతం పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతీ పేదవాడికి పథకాలు ఇంటి వద్దకే అందించాలని తపనపడే ఏకైక నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షుడు , వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యంగా పల్స్ పోలియో కార్యక్రమం



డాక్టర్ కందుల నాగరాజు

**అల్లిపురం పెన్ పవర్ డిసెంబర్ 21:**పోలియో రహిత సమాజమే లక్ష్యంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైనట్లు విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డ్ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు తెలిపారు.

ఆదివారం అల్లిపురంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి బంగారు జీవితాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు.పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచి పోలియో రహిత సమాజం నిర్మించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఇందు కోసం గరిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పాలు, గుడ్డు, పౌష్టికాహారం అందచేస్తున్నారు. ప్రభుత్వాలు అందజేసే వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భారతదేశం పోలియో రహిత దేశం అయినప్పటికీ, మళ్లీ పోలియో రాకుండా ఉండేందుకు తగు ముందస్తు జాగ్రత్తల్ని తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించిందని తెలిపారు.

పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవతో పనిచేస్తున్నాయన్నారు.

ఈ నెల 21, 22, 23 తేదీల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు వైద్యారోగ్యశాఖ ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు.

పిల్లల భవిష్యత్తు ఆరోగ్యంగా ఉండాలంటే పోలియో నుండి సంపూర? రక్షణ అవసరమని 0–5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రతిసారి రెండు చుక్కలు–పిల్లల ఆరోగ్యానికి సంపూర? రక్షణ అని అన్నారు.

ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొబ్బరి తోట పిహెచ్సి డాక్టర్ అక్ష పర్వీన్, ఎ. ఎన్. ఎం. కే. విజయలక్ష్మి,ఎ. ఎస్. హెచ్ సి ఎల్.నాగలక్ష్మి, అంగన్వాడి టీచర్ టి. పార్వతి,వాలంటరీ ఎల్. ప్రసన్న అక్షయ,కే. అప్పారావు, వై ఆది బాబు, సిపిఐ బుజ్జి, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ మొక్కలను కాపాడుకుందాం



* ప్రతి ఒక్కరూ ఆయుర్వేద సంపదను కాపాడాలి.

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 21:**ఔషధ మొక్కలను కాపాడుకుందాం అని భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఎ హబ్ వద్ద ప్రకృతి ఆధారంగా పండిన పంటల సంత లో ఆయన మాట్లాడారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తీసుకు వచ్చిన శతావరి గురించి అందరూ చర్చించిన తర్వాత ఆయన మాట్లాడారు. ప్రధానంగా ప్రతి ఒక్కరూ మన దేశీయ ఆయుర్వేద సంపదను కాపాడాలని కోరారు. ప్రతి పొలం లో అవసరమైన అన్ని ఆయుర్వేద వైద్యానికి అవసరమైన అన్ని మొక్కలు పెంచడం అవసరం అని వివరించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన రైతులు అందరూ ప్రతి ఆదివారం ఆంధ్రా యూనివర్సిటీలో నిర్వహించే ఆర్గానిక్ సంతను జయప్రదం చేయాలని కోరారు. జనవరి నెలలో ఆవు పేడ పిడకలతో బోగీ మంట వేయించడం జరుగుతుంది అని వివరించారు.

ఈ కార్యక్రమంలో బోగీ మంట ను జయప్రదం చేయడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భోగి పిడకల కి తాము సహకరిస్తామని సంకల్ప ఆర్ట్ విలేజ్ ప్రతినిధి ఆకుల చలపతి రావు, మేంగో మేన్ అప్పాజీలు హామీ ఇచ్చారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు.

ఈ కార్యక్రమంలో గో ఆధారిత ప్రకృతి రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, గేమ్ ఎన్ జి ఒ ప్రతి నిధి సుభాష్ , ప్రకృతి రైతులు రిషీ, నరేంద్ర, బాలాజీ, త్రినాథ్, శాంతి తదితరులు పాల్గొని మాట్లాడారు.

## వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందరరేగా పేదలకు దుప్పట్లు పంపిణీ



**కూర్మన్నపాలెం : డిసెంబర్ 21. పెన్ పవర్.** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో కణితి గాంధీ బొమ్మ జంక్షన్లో 87 వార్డ్ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో గౌరవ మాజీ ముఖ్య మంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి 53 వా జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి వృద్ధులకు, బ్రెడ్ లు పళ్ళు మరియు పేదలకు దుప్పట్లు పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంనికి ముఖ్యఅతిథిగా గాజువాక మాజీ శాసనసభ్యుడు , డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి పాల్గొని కేకలు కట్ చేసి వృద్ధులకు మహిళలకు పళ్ళు రోట్లు మరియు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందరరేగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాలు అలాగే అభివృద్ధి పనులు ఎన్నో చేసి అలాగే మెడికల్ కాలేజీలు ప్రభుత్వం తరపున నిర్మాణం నిర్వహించారు అలాగే నాడు నేడు కింద స్కూల్ లను హాస్పటల్లో ఎంతో తొందరగా తీర్చిదిద్దిన నాయకుడిగా మరియు సంక్షేమ పథకాల్లో ఇచ్చిన మాటకు గౌరవం గా నిలిచిన నేతగా మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తిగా ప్రజల మనసును దోచుకున్న నాయకుడిగా చేస్తానంటే చేస్తాడు అనే నాయకుడిగా పేరు తెచ్చుకున్న మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో రాబోయే రోజుల్లో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజల ఆకాంక్ష అన్నారు. వార్డ్ అధ్యక్షుడు బొడ్డ గోవింద్,ఎన్నేటి రమణ, గాజువాక బీసీ సెల్ అధ్యక్షుడు చిత్రాడ వెంకటరమణ,ప్రగడ. శ్రీనివాసరావు,ముద్దపు.దామోదరావు, వి. రామచందారరాజు, వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి దుగ్గపు దానప్పలు,పిన్నింటి సంతోష్,బొండా గోవిందరాజులు,బొడ్డ వెంకటగసురి ,గాలి ఆనంద్,గాలి. నూకరాజు,గోనప. సన్యాసి నాయుడు,కాండ్రేగుల కనక,శీరం. పాపారావు బోడేటి. మోదీనాయుడు, అతికాముశెట్టి. రవి, బడగల. రాము,ఉంగరల. శ్రీను,ఈర్ల. శ్రీరాములు, యస్. నరసింగరావు, రామకృష?, కె. రాజేష్ కుమార్,కర్రీ. వెంకటేష్, దుగ్గప వాసు సబ్బవరపు.ఈశ్వరరావు, సారిపల్లి.గణపతి, శ్రవన్, గున్న. రామారావు , కె. నారాయణ,ప్రగడ. శంకరావు, హరీష్ వర్మ,బి. ప్రసాద్, రాజుకూరు,బి. సంజీవ్, జె. బాబ్జి, మూర్తి, గాలి. నూకరాజు, యస్. రవి. పి. వి. రమణ, పి. రమణ, యమ్. వాసు, ఈ. శ్రీను, పి. గోవింద్, కొన్న.రమేష్, ప్రగడ. శేఖర్,దొడ్డి. శ్రీను,ముద్దపు. సత్యనారాయణ,పి. కిషోర్, పాల్గొన్నారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**అరకులోయలో మహిళలకు 100 చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**



**అరకులోయ పెన్ పవర్ 21:**అరకు నియోజకవర్గం,అరకు మండల కేంద్ర పరిధిలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద స్థానిక అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో జరిగిన మాజీ సీఎం శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది.శాసనమండలి సభ్యులు కుంభ రవిబాబుతో కలిసి ముందుగా అరకు మండల కేంద్ర పరిధిలో గల నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసినంతరం కేక్ కటింగ్ చేసి మరల పార్టీ కార్యాలయంలో మరో మరో కేక్ కట్ చేసి కార్యకర్తలు అభిమానులు మధ్య జననేతకు శుభాకాంక్షలు తెలిపారు.అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ.

రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా అన్న శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ,జగనన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే 2029 ఎన్నికలలో మరలా గెలిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని మనసూర్తిగా ఆ దేవుడిని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు.అనంతరం మహిళలకు 100 చీరలను మరియు 100 మంది పురుషులకు జత బట్టలను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడురేగం చాణక్య ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు

వైసీపీ అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్ వైసీపీ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవి ప్రసాద్ వైసీపీ అనంతగిరి,అరకు ,డుంబ్రిగూడ,హుకుంపేట,డుంబ్రిగూడ,పెదబయలు మండల పార్టీ అధ్యక్షులుబికొర్ర సూర్యనారాయణ ,స్వాభీ రామ్మూర్తి ,పాంగి పరశురాం ,పాంగి అనిల్ ,చంద్రుబాబు.విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ భూషణ్ వైసిపి అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సందడి కొండబాబు,జడ్పిటిసిలు,ఎంపీపీలు,సర్పంచులు,ఎంపిటీసీలు,వైస్ ఎంపీపీలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పల్స్ పోలియా దినం లో భాగంగా పోలియా చుక్కలు



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 21:**కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు పరిధిలో రామజోగిపేట రామాలయం వద్ద పోలియో చుక్కలు వేసే సిబ్బంది ఆశా వర్కర్లు తో స్థానిక 29వ వార్డు టిడిపి అధ్యక్షులు ఉరుకుటి గణేష్ పిల్లలకు పోలియో చుక్కలు వేసినారు, ముందుగా 29వ వార్డు తెలుగుదేశం అధ్యక్షులు ఉరుకుటి గణేష్ గ మాట్లాడుతూ 1 నుంచి 5 సంవత్సరాలలోపు ప్రతి పిల్లలకు మీకు అందుబాటులో ఉన్న పోలియోకేంద్రాలలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత భారత దేశంగా సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు జనరల్ సెక్రటరీ రాయన బంగారు రాజు, అక్కబోయిన సూరిబాబు, పల్లా మధు, ఒమ్మి శ్రీను, పళ్ళ శ్రీను, డోప్ప అప్పారావు, చందక రామ్మోహన్, రేచర్ల శిరీష, దుక్క మంగ వేణి, బోర రాజు, ఒమ్మి వెంకట అప్పారావు, కోండ్రు శ్రీను, కరణం మహాదంత, బండారు రమేష్, బండి అప్పలరాజు, సిరిలు గోపమ్మ, జోగా స్వామి, జోగా ఆనంద్ పాల్గొన్నారు

# క్రిస్మస్ వేడుకల్లో సేవా సందేశం

### 41వ వార్డులో మహిళలకు చీరలు రగ్గుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష? శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 21 :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని విశాఖపట్నం 41వ వార్డు పరిధిలోని జ్ఞానాపురంలో మహిళలకు చీరలు, రగ్గుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక బీజేపీ వార్డు అధ్యక్షులు వంక సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష? శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వంశీకృష? శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ సమాజంలోని అవసరమైన వారికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు రావడం దేవుని కృపతో కూడిన గొప్ప కార్యమని పేర్కొన్నారు. సంజీవరావు గారు తనకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అభినందించారు. క్రీస్తు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

అనంతరం మహిళలకు చీరలు, రగ్గులు పంపిణీ చేశారు. అలాగే ప్రజలందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన వార్డు అధ్యక్షులు అంతోని శేఖర్, పెద్దలు గవర రమణతో పాటు ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మీవాన్ మాటూరి జన్మదిన వేడుకలు



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 21 :**మాటూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాటూరి శ్రీనివాసరావు మనవడు మివాన్ మాటూరి ఎన్ ఆర్ ఐ జన్మదిన సందరరేగా గాజువాక లో ఉన్న వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందరరేగా పేద వృద్ధులకు అల్పాహార విందుని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మివాన్ పేరు తో ఉన్న కేక్ కట్ చేసి అందరికీ స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందరరేగా మాటూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ మాటూరి చార్టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. పెద్ద,పెద్ద హోటల్ లో జన్మదిన వేడుకలు జరుపుకోవడం కంటే ఇలా పేద వృద్ధులతో నిర్వహించడంలో చాలా ఆనందంగా ఉందన్నారు పది మంది పేదలకు సహాయం చేసే కార్యక్రమాన్ని అందరం ప్రోత్సహించాలని ఈ సందరరేగా కోరారు. ఈ కార్యక్రమంలో మాటూరి రత్నకుమారి సెక్రటరీ , మింది దేవుడు, ఆడారి సత్యనారాయణ మాటూరి రవితేజ,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జెర్రిల గ్రామపంచాయతీ విభజనకు 13 గ్రామాల ప్రజల ఏకగ్రీవ తీర్మానం




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 21:**రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల విభజనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, జెర్రిల గ్రామపంచాయతీ పరిధిలోని 26 గ్రామాల్లో నుంచి 13 గ్రామాలను వేరు చేసి జే. రాళ్లగడ్డ రెవెన్యూ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని సంబంధిత గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. జే. రాళ్లగడ్డ, రాళ్లగడ్డ చింతలవాడ, కొండపల్లి, డబ్బగొంది, కొంద్రుపల్లి, గిల్లగొంది, పెద్దరుగొంది, గడిమామిడి, కన్నెరశిల్ప, గునుకురాయి, తిరగల్లమామిడి, అసంపల్లి బోడలగుంది, పులిగొంది గ్రామాలకు చెందిన సుమారు 1350 మంది జనాభాతో నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వంకు తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెర్రిల గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, కూటమి నాయకులు పోత్తూరు విషు?మూర్తి, చిక్కుడు అశోక్, రీమల బుజ్జిబాబు, ముర్ల సంతోష్, వార్డు సభ్యులు, పీసా సభ్యులు, వైసీపీ నాయకులు జోబ స్వామినాథం, 13 గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జిపిటి రైతుబజార్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవ వారోత్సవాలు



వినియోగదారులకు తూనికలు, కొలతలపై అవగాహన

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21 :** గోపాలపట్నం రైతుబజార్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 18 నుండి డిసెంబర్ 24 వరకు నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గాజువాక అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ శాఖకు చెందిన ఎస్.ఎం. రాధాకృష? ఆధ్వర్యంలో నిర్వహించారు.


ఈ సందరరేగా రైతుబజార్‌లో తూనికలు, కొలతలు, ప్యాకేజ్డ్ వస్తువుల విక్రయం, అలాగే ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులు, వ్యాపారులు మరియు వినియోగదారులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా తక్కువ తూకం, తప్పు కొలతల వల్ల జరిగే మోసాల గురించి వివరించారు. వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించే లక్ష్యంతో రైతుబజార్‌లో ధర్మ కాంటా ఏర్పాటు చేశారు.

వినియోగదారులు కొనుగోలు చేసిన కూరగాయలు, ఇతర వస్తువులను అక్కడ తిరిగి తూకం వేసి తనిఖీ చేయించుకునే అవకాశం కల్పించారు. ఈ సందరరేగా వినియోగదారులు అడిగిన సందేహాలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇచ్చి సంతృప్తి కలిగించారు. రైతులు, వ్యాపారులు అందరూ తప్పనిసరిగా సీళ్ళు వేసిన కాటలు (తూనిక పరికరాలు) మాత్రమే ఉపయోగించాలని, అలాగే ప్రతి సంవత్సరం వాటికి పునఃసీళ్ళు వేయించుకోవడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. వినియోగదారుల హక్కులు, తూనికలు, కొలతల చట్టాలపై అవగాహన కోసం కరపత్రాలను కూడా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది వరకు వినియోగదారులు హాజరై అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. తూనికలు, కొలతలపై ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా 2799551 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ కె. రాజా రమేష్, శాఖ సిబ్బంది, రైతుబజార్ ఎస్టేట్ అధికారి జి.ప్రసాద్, సహాయకుడు జి.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలంలో వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



- కుటుంబ సమేతంగా పాల్గొన్న చిన్న శ్రీను, కుమార్తె సిరమ్మ
- శ్రీ స్వామివారికి సమర్పించిన 381 గ్రాముల బంగారం పగడాల హారం

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 21 :** వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భీమిలి నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా సింహాచలం శ్రీ సింహాద్రి అప్పన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వై.ఎస్.ఆర్.సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు సతీమణి పుష్పాంజలి, అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గ వై.ఎస్.ఆర్.సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు.

ఈ సందరరేగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 381 గ్రాముల బంగారంతో తయారు చేసిన పగడాల హారాన్ని కుటుంబ సమేతంగా అప్పన్నకు సమర్పించారు. వేదపండితులు పూర?కుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగిందని, ప్రజలు మళ్లీ ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. త్వరలో ప్రజలకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు, ఎస్ఈసీ సభ్యులు, మండల, డివిజన్ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియా కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దొడ్డి కిరణ్ దంపతుల ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- దొడ్డి లక్ష్మి చేతుల మీదుగా కేక్ కటింగ్, చీరలు పంపిణీ కార్యక్రమం
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే మల్ల విజయప్రసాద్

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21 :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా విశాఖ జీవీఎంసీ పరిధిలోని 89వ వార్డులో నిర్వహించిన సేవా కార్యక్రమాలు పార్టీ శ్రేణుల్లో చైతన్యాన్ని, ప్రజలతో అనుబంధాన్ని స్పష్టంగా ప్రతిబింబించాయి. స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రటరీ దొడ్డి కిరణ్, వార్డు అధ్యక్షురాలు దొడ్డి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కేక్ కటింగ్, చీరల పంపిణీ కార్యక్రమం రాజకీయ కార్యక్రమంగా మాత్రమే కాకుండా సామాజిక బాధ్యతను చాటే కార్యక్రమంగా నిలిచింది. నాయకుడి పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరపడం ద్వారా "సంక్షేమమే లక్ష్యం" అనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విధానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నట్లు ఈ కార్యక్రమం సూచించింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల సృష్టికర్తగా, పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా అభివరి?ంచారు. ఆయన వ్యాఖ్యలు పార్టీ నాయకత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరోసారి బలపరిచేలా ఉన్నాయి. వార్డు స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు నేరుగా చేరువ కావచ్చని ఆయన పేర్కొనడం, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలన్న సంకేతంగా భావించవచ్చు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆలాేకృష?తో పాటు 89వ వార్డు యూత్ ప్రెసిడెంట్ కె. మురళి, కె.త్రినాథ్, అప్పారావు, మనీ, వరుణ్, జగదీష్, రాజేష్, రవణమ్మ, కాయగూరల రావణమ్మ, హరి, ప్రకాశ్, జగదీష్ తదితరులు పాల్గొనడం ద్వారా పార్టీకి చెందిన అన్ని విభాగాల సమన్వయం స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం, పార్టీ భవిష్యత్తు దిశగా యూత్ వింగ్ కీలక పాత్ర పోషిస్తున్నదనే విశ్లేషణకు దారి తీస్తోంది.

మొత్తంగా, ఈ కార్యక్రమం ఒక పుట్టినరోజు వేడుకగా మాత్రమే కాకుండా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ రాజకీయాలపై ప్రజల్లో నమ్మకాన్ని పునరుదాటించే కార్యక్రమంగా నిలిచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వార్డు స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగితే పార్టీకి ప్రజా మద్దతు మరింత బలపడే అవకాశం ఉందని వారు సూచిస్తున్నారు.



## 66 వార్డ్ లో పల్స్ పోలియో దినోత్సవం



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 21** మహా విశాఖ నగర పాలక సంస్థ 66 వార్డులో జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందరరేగా గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొత్త గాజువాక కనితి రోడ్డు లో గల యూపీహెచ్సీలో జీరో టు ఫైవ్ ఇయర్స్ వారికి పోలియో చుక్కలు 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ వేశారు పిల్లల భద్రత గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో దినోత్సవం తల్లిదండ్రులందరికి అవగాహన తీసుకొచ్చి పోలియో చుక్కలు వేయించడం జరుగుతుంది . ఈ కార్యక్రమంలో యుపిహెచ్సి డాక్టర్ హేమలత, 66వ జనసేన ఇన్చార్జ్ పోలా రౌతు వెంకటరమణ, విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర?పుడి రాంబాయి, మాజీ కౌన్సిలర్ లంకలత ,66 వార్డు మైనార్టీ నాయకుడు అన్సర్ వల్లి మోతి , వార్డు మైనార్టీ నాయకురాలు వార్డు మైనార్టీ నాయకురాలు ఆశ , వార్డు మహిళా అధ్యక్షురాలు సరోజినీ గాజువాక తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలు కోరుకొండ పద్మ , వార్డు అంగన్వాడి స్కూల్ అధ్యక్షుడు తాడి వరలక్ష్మి , వార్డ్ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 48వ వార్డులో పల్స్ పోలియో ప్రారంబించిన గంకల కవిత అప్పారావు యాదవ్

- పల్స్ పోలియో తో పోలియో ను తరిమి కొట్టండి



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 21 :**పల్స్ పోలియో తో పోలియో ను తరిమి కొట్టండి అని 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ అన్నారు. జీవీఎంసీ 48వ వార్డు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందరరేగా వారి చేతుల మీదగా పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. పోలియో రాకుండా ముందస్తు జాగ్రత్తగా 0–5 ఏళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో వేయించాలని సూచించారు. కొండ ప్రాంత ప్రజలు ఈరోజు అందుబాటులో లేని పిల్లలకు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి రేపు పల్స్ పోలియో వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియోను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, తమ తమ ఇండ్లలో ఐదేళ్లలో లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలతో పాటు రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు మరియు విమానాశ్రయాల్లో కూడా మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశారని, ప్రయాణాల్లో ఉన్న వారు సైతం తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించేలా ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంచారన్నారు. నేడు ఏవైనా అనివార్య కారణాల వల్ల తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించలేకపోయిన తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రేపు మరియు ఎల్లుండి వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు స్వయంగా ఇంటింటికీ తిరిగి సమాచారాన్ని సేకరిస్తారని ఎవరైనా చిన్నారులు పోలియో చుక్కలు తీసుకోలేదని గుర్తిస్తే, వారి ఇంటి వద్దనే డ్రాప్స్ వేయడం జరుగుతుందన్నారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని, పోలియో రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు.

## పోలియో రహిత సమాజం సమాజమే ప్రభుత్వ లక్ష్యం



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 21:** తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ పలు వార్డుల పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం నుండి జీవీఎంసీ ఎఫ్ ఆర్ యు,పీ హెచ్ సి పరిధిలో డాక్టర్లు ఆశ వర్కర్లు,సిబ్బంది పల్స్ పోలియో కార్యక్రమాలకు ఏర్పాటు చేశారు.

11 వ వార్డు లో చిన్న పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ మొగుడా రాజారావు పాల్గొని పోలియో చుక్కలు వేశారు,యుపిహెచ్ డాక్టర్ కిరణ్ లలిత దేవి, కూటమి నాయకులు పాల్గొన్నారు. 12వ వార్డులో యుపిహెచ్ సి పరిధిలో పల్స్ పోలియో నిర్వహించారు పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ పల్స్ పోలియో కార్యక్రమాన్ని సచివాలయ ఎ ఎన్ ఎం మరియు అంగన్వాడీ టీచర్లు వార్డు ఇంచార్జి మరియు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు సమక్షంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి బంగారు జీవితాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు. పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచి పోలియో రహిత సమాజం నిర్మించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. 13 వ వార్డు పరిధిలో కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ. 13 వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోతన భరత్,రాగుల తిమోతి,గోపల్లి రామకృష?, మూడడ్ల రమ, మారిక జక్కన్న,ఒడిసెల శ్రీను. ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిరాజుపాలెం 90వ వార్డులో ఘనంగా పల్స్ పోలియో డే కార్యక్రమం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంను బుచ్చిరాజుపాలెం 90వ వార్డులో ఘనంగా నిర్వహించారు. స్థానిక వార్డు పరిధిలోని సచివాలయ అంగన్వాడి పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 90వ వార్డ్ కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బొమ్మిడి రమణ స్వయంగా చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో నిర్మూలనలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వామ్యం అత్యంత అవసరం అని తెలిపారు. ప్రతి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్లల మాణిక్యం, పోతల సతీష్, శ్రీను పట్నాయక్, వెంకటలక్ష్మి, మురళి, మడ్డి శ్రీను పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అలాగే ఆశా వర్కర్లు, ఏఎన్ఎం స్టాఫ్ నర్సులు సమన్వయంతో పనిచేసి పోలియో డ్రాప్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

అంగన్వాడి కేంద్రానికి వచ్చిన తల్లిదండ్రులు ఈ కార్యక్రమంపై సంత ృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలవరకు చేరుతున్నాయని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొమ్మిడి రమణ మాట్లాడుతూ సదా ప్రజల సేవలో ఉంటూ ఆరోగ్య, అభివ ృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# 90, 91 వార్డుల్లో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు






**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21** : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని పశ్చిమ నియోజకవర్గంలోని 90వ, 91వ వార్డుల్లో పార్టీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించాయి. ఈ కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ల విజయ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. జీవీఎంసీ 91వ వార్డులో మహిళలకు చీరల పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించగా, 90వ వార్డులో పట్టణ నిరాశ్రయుల వసతిగ ృహంలో వ ృద్ధులకు దుపట్లు, పండ్లు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అలాగే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయించి ప్రజారోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మళ్ల విజయ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు, వ ృద్ధులు, నిరాశ్రయులు, చిన్నారుల సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని పాలించిన ఆశాజ్యోతి జగన్మోహన్ రెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు పార్టీ సామాజిక బాధ్యతను, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబిస్తున్నాయని విశ్లేషించవచ్చు.

# అనారోగ్యంతో రింతాడ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలి మృతి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 21**:అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న మఠం ఝాన్సీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మ ృతి చెందినట్లు తోటి ఉపాధ్యాయులు తెలిపారు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఝాన్సీ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆదివారం ఆమె తుదిశ్వాస విడిచినట్లు పేర్కొన్నారు. ఆమె స్వగ్రామమైన పెదబయలు మండలం రూఢకోట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆమె మ ృతిపై మండల విద్యాశాఖ అధికారులు గోవింద పడాల్, రామన్న, తోటి ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ మొట్టడం శరభన్నదొరతో పాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో డే ఘనంగా నిర్వహణ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గణబాబు**




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21 :** నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పల్స్ పోలియో డే కార్యక్రమం సందర్భంగా 91వ వార్డులో అవగాహనతో కూడిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి ప్రభుత్వ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. పల్స్ పోలియో డే కార్యక్రమం ద్వారా పిల్లలను ఆరోగ్యవంతంగా, దివ్యాంగత్వం లేని భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# జీవీఎంసీ 89వ వార్డులో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21 :** జీవీఎంసీ 89వ వార్డులో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 89వ వార్డ్ కార్పొరేటర్ మరియు స్టాండింగ్ కమిటీ సభ్యులు దాడి వెంకట రమేష్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా 89వ వార్డు అధ్యక్షులు మరియు పిఏసిఎస్ చైర్మన్ బొడ్డేటి విజయకుమార్, వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ దాడి సురేష్, యూపీహెచ్సి డాక్టర్ సాయి ప్రసాద్ పాల్గొని పోలియో నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే సచివాలయ హెల్త్ సిబ్బంది, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేసి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రజల నాయకుడి జన్మదిన వేడుకలు

- ఘనంగా 38వ వార్డులో వైఎస్ఆర్సిపి సంబరాలు
- మహిళలకు చీరల పంపిణీ వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 21 :** జనహ ృదయనేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జా తీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని 38వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, అనంతరం 38వ వార్డు అధ్యక్షుడు గురజాపు రవి, యువత నాయకులు చేపల నూకరాజు, అర్జున్ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పం పిణీ చేశారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ల క్ష్యంగా పరిపాలన సాగించిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డని కొనియాడారు. రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించిన ప్రజల నాయ కుడి జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా జరు పుకోవడం గర్వకారణమని తెలిపారు. అమ్మ ఒడి, రైతు భరోసా, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాల ద్వారా పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చారని అన్నా రు.విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివ ృద్ధి బాటలో నడిపించారని పేర్కొన్నారు. వ ృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే పెన్షన్లు అందించిన విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. అలాగే గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజలకు ఇంటింటికీ పాలన అందిం చారని గుర్తుచేశారు.తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల మధ్యనే ఉం టూ పాలన చేసిన నాయకుడు జగనన్న అని, భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలిచే నాయ కుడిగా ఆయనకు ప్రజల మద్దతు ఎప్పటికీ ఉం టుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గురజాపు రవి, యువత అధ్యక్షుడు చేపల నూకరాజు, అర్జున్ ప్రసాద్, సంకబత్తుల సన్యాసిరావు, పెదగడ బాబ్జీ, పాటోజు ప్రసాద్, కోసూరు సురేష్, కోసూరు కిరణ్, లండ నూకరాజు, చేపల సతీష్, అన్మోల్, చోడిపిల్లి నూకరాజు, రమాదేవి, అమరదేవి, వాసుపల్లి రాజు, పట్నాల సతీష్, సందీప్, వల్లి శ్రీను, సరిపిల్లి రాజు, పెదబాబు, జుత్తాడ చంద్రరావు, పిల్లా అప్పారావు, చిన్నిక ృష?, పాటోజు నాని, భాస్కర్, రమేష్, నీలకంఠం, జేవీఆర్, జే సురేష్ తదితర దక్షిణ నియోజకవర్గ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్న సన్నిధిలో వై.ఎస్. జగన్ జన్మదినోత్సవ వేడుకలు



**381 గ్రాముల బంగారు పగడాల హారం సమర్పించిన చిన్న శ్రీను కుటుంబం**

**భీమిలి, పెన్ పవర్, డిసెంబర్ 21 :** వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్ప న్న సన్నిధిలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉ మ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వై.ఎస్.ఆర్.సీపి జిల్లా అధ్యక్షులు, భీమిలి ని యోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు చిన్న శ్రీను కుటుంబ సమేతంగా పాల్గొ న్నారు. ఆయనతో పాటు సతీమణి మజ్జి పుష్పాంజలి, అల్లుడు నెల్లిమర్ల నియోజకవర్గ వై.ఎస్.ఆర్.సీపి యువజన విభాగం అధ్యక్షులు ప్రదీప్ నాయుడు, కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ హాజరయ్యారు.ఆదివారం ఉదయం సింహాచలం శ్రీ సింహాద్రి అప్పన్న స్వా మిని దర్శించుకున్న చిన్న శ్రీను కుటుంబానికి వేదపండితులు పూర?కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలు సమర్పిం చి, వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పేరు మీద ప్రత్యే క పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామి వారికి 381 గ్రాముల బంగారంతో తయారైన పగడాల హారంను కుటుంబ సమేతంగా భక్తి భావంతో సమర్పిం చారు. వేదపండితుల ఆశీర్వాదం పొందిన అ నంతరం కార్యక్రమం భక్తి పరవశంతో కొనసా గింది.ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడు తూ, జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభి క్షంగా అభివ ృద్ధి చెందిందని, ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. ప్రస్తుతం రా ష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని విమ ర్శించారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో ప్రజలకు మంచి రోజులు రానున్నాయని, ఆ దిశగా ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు.ఈ వేడుకల్లో భీమిలి నియోజకవర్గ పరిధిలోని పార్టీ ఎస్ ఇ సి సభ్యులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల%--%డివిజన్ పార్టీ అధ్యక్షు లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కార్పొరేటర్లు, జిల్లా%--%నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, వై.ఎస్.ఆర్.సీపి అభిమానులు మరియు వేలాదిమంది ప్రజలు పాల్గొని వేడుకలను అంబరాన్ని అంటించేలా నిర్వహించారు.

# పశ్చిమ నియోజకవర్గంలో సీ.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21 :** స్థానిక పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సీ.ఎం. రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదగా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గణబాబు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులను అందజేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గణబాబు మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్న పేద మరియు మధ్యతరగతి ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సీ.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ఈ సహాయం పార్టీలకు అతీతంగా, కేవలం అర్హతను ప్రామాణికంగా తీసుకుని అందజేస్తున్నామని స్పష్టం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సకు వెనుకాడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందన్నారు.

ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గానికి చెందిన కట్ట జయపతి రాజారావుకి రూ.5 లక్షలు, పరగతి పెరయ్యకి రూ.3 లక్షలు విలువైన సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులను గణబాబు అందజేశారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయానికి, అలాగే వ్యక్తిగతంగా తమ ఇళ్లకు వచ్చి చెక్కులు అందజేసిన గణబాబుకి క ృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ప్రభుత్వం మరింత దగ్గరగా ఉందనే భావనను కలిగిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# హెల్మెట్ నిబంధనలు కఠినంగా అమలు

- వేపగుంట, ఓల్డ్ గోశాల రోడ్ ప్రమాద నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసుల చర్యలు




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21 :** ఇటీవల వేపగుంట నుంచి ఓల్డ్ గోశాల రోడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గోపాలపట్నం, పెందుర్తి ట్రాఫిక్ పోలీసులు కీలక నిర?యాలు తీసుకున్నారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ఉపయోగించాల్సిందేనని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం నిషిద్ధమని హెచ్చరించారు.అలాగే గోపాలపట్నం, పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని బీఆర్టీఎస్ మధ్య రోడ్డులో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, భారీ వాహనాలకు అనుమతి లేదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక జారీ చేశారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ రోజు నుంచి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు హెల్మెట్ ధరించని వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం సరఫరా చేయబోమని ప్రకటించారు. ఈ మేరకు సంబంధిత పెట్రోల్ బంక్ యాజమాన్యానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఇదే క్రమంలో సుజాత నగర్, ప్రహ్లాదపురం ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు అందించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు ఈ సమాచారాన్ని విస్త ృతంగా చేరవేయాలని ట్రాఫిక్ సీఐ కె. సురేష్ గోపాలపట్నం, పెందుర్తి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులను కోరారు.

# 72 వార్డ్ లో జనహృదయ నేత జగనన్న జన్మదిన వేడుకలు

**గాజువాక: పెన్ పవర్ ,డిసెంబర్ 21** జీవీఎంసీ 72వ వార్డు పరిధిలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి జనహృదయ నేత జగనన్న 53వ జన్మదినం సందరరేగా 72 వార్డు వైస్సార్సీపీ ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాసు ఆధ్వర్యంలో 72వ వార్డు వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో భాగంలో వార్డునాయకుల, కార్యకర్తలు మధ్య జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . అనంతరం కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.. పేదవారికి సిరట్ల శ్రీనివాస్ చేతుల మీద 30 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 72వ వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు సత్యనారాయణ, దేముడు, రామిరెడ్డి, అండిబోయిన అప్పారావు, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, మురళి, పేర్రాజు, షణ్ముఖ మధు , జగన్, ఈశ్వరరావు, భాను, కృషా?రావు, సాయిరాం, అతీష్, ఎంపీ రావు, జయరాం, అంజి తదితరులు పాలుగొన్నరు .




## విజయవంతం మైన పల్స్ పోలీయో



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 21** దిబ్బపాలెం, శ్రీరామ్ నగర్ కాలనీ, లేమర్తి ,ఈ బోనంగి, ఏదూరివాని పాలెం, గ్రామాలలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర పాలుగొన్నరు , ఈ సందరరేగా దశేంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని, మూడు రోజుల జరిగే ఈ కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు ఉన్నటువంటి ప్రతి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు అందేటట్టు చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శీరంశెట్టి బాబ్జి, ఈగల పోలినాయుడు, ఉరుకూటి రాజు, ఈగల కన్నారావు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగనవాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న అంతర్జాతీయ రాజకీయాలు- దేశం ముందున్న ఉన్న సవాళ్ళు

సీనియర్ ట్రేడ్ యూనియన్ లీడర్ కొసరాజు స్వతంత్ర కుమార్



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 21:**ఎస్సెన్స్ గ్రూపు ఈస్ట్ కోస్ట్ వాళ్ళు నిర్వహించిన చర్చా గోష్టి కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ సందర్భంగా – "మారుతున్న అంతర్జాతీయ రాజకీయాలు – భారతదేశం ముందున్న సవాళ్ళు" అనే అంశంపై ప్రధాన వక్తగా సీనియర్ ట్రేడ్ యూనియన్ లీడర్ కొసరాజు స్వతంత్ర కుమార్ గారు మాట్లాడుతూ విదేశాంగ విధానంలో ఈరోజు దేశం ఒక కీలక మలుపు దగ్గర ఉందని చాలా జాగరూకతతో అడుగులు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎక్స్ ఎంఎల్సీ ఎంవీఎస్ శర్మగారు మాట్లాడుతూ ఏక ధృవ ప్రపంచం నుండి బహుధృవ ప్రపంచంవైపు సాగుతున్న ఈ తరుణంలో పౌరసమాజంలో ఈ అంశంపై చర్చలు కొరవడటం నిజంగా ఆందోళన కలిగించేదిగా ఉందని ప్రభుత్వాలు భవిష్యత్ దర్శనం చేయకుండా భావోద్వేగాలతో ముందుకు పోవాలనుకోవడం ప్రమాదకరమనీ అన్నారు. సామాజిక కార్యకర్త కత్తి పద్మ గారు మాట్లాడుతూ విదేశాంగ శాఖగా ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు భవిష్య తయారీపై తీవ్రమైన ప్రభావాలు చూపిస్తాయనీ అవి మనదేశ సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలను కూడా ప్రభావితం చేస్తుంటాయనీ అన్నారు. రిటైర్డ్ ఫిజిక్స్ లెక్చరర్ సావిత్రి రమణారావు గారు మాట్లాడుతూ చైనా రోజురోజుకు ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న తరుణంలో మన దేశం మరింత జాగ్రత్తగా అడుగులు వేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

కార్యక్రమం నిర్వహించిన దేవి గారు ఇటువంటి సమావేశాలు ఎస్సెన్స్ తరపున ప్రతీ నెలా నిర్వహిస్తామనీ పౌరసమాజం అనవసర విషయాలపై కాకుండా ముఖ్యమైన అంశాలపై దృష్టి పెట్టి చర్చించుకోవడమే ఎస్సెన్స్ ముఖ్య ఉద్దేశమనీ దేశంపై ప్రేమ ఉన్న ప్రతీ పౌరుడు ఇలాంటి చర్చలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆ తర్వాత ఆహుతుల మధ్య ఉత్సాహవంతమైన చర్చలు వాదోపవాదాలు స్నేహపూర్వక ప్రజాస్వామిక వాతావరణంలో జరిగాయి.

## లబ్బూరు పిహెచ్సి పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం



లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యాంప్రసాద్

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 21.**అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు లబ్బూరు పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ సందరరేగా ఆదివారం ఆయన మాట్లాడుతూ.. పిహెచ్సి పరిధిలో 59 పోలియో బూత్ కేంద్రాలలో ఏఎన్ఎంలు, ఎమ్మెల్హెచ్పిలు, ఆశ వర్కర్లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించమన్నారు. బస్సులను సైతం ఆపి బస్సులో ప్రయాణిస్తున్న చిన్నారులకు పోలియో చుక్కలు వేశామని,అన్ని ప్రదేశములలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయించమన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వెయ్యాలని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి తెలిపారు. ముంజపుట్టు పోలియో పోలింగ్ స్టేషన్లో సుమారు 60 మంది ఇచ్చినారులకు పోలియో చుక్కలు వేసినట్లు ఆశ కార్యకర్తలు శాంతమ్మ, మొనిమ, అంగన్వాడి టీచర్లు పార్వతి, సత్యవతి తెలిపారు. మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం దిగ్విజయంగా కొనసాగింది. ఈ కార్యక్రమాలలో లబ్బూరు వైద్య సిబ్బంది కాసులమ్మ, సీతారామరాజు, నూకరాజు, ఏఎన్ఎంలు, ఎమ్మెల్హెచ్పిలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సేవలో టీడీపీ నాయకులు కాకి గంగరాజు



ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన తరలివచ్చిన ప్రజలు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబర్ 21**: టిడిపి నాయకులు వి జ్యువలరీ మార్ట్ అధినేత కాకి గంగరాజు, ఆయన సొంత నిధులతో ప్రతి వారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు దానిలో భాగంగా ఆదివారం 11వ వార్డు బాలాజీ బేతేల్ చర్చ్ సమీపంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి వార్డు ప్రజలు తరలివచ్చారు.

సందరరేగా ఆయన మాట్లాడుతూ వైద్యం నారాయణో హరి నినాదంతో పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో "ఉచిత వైద్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో మరి కొన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 263మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని, ఈ సందరరేగా బాలాజీ నగర్ అన్నానగర్ గ్రామపెద్దలు గంగరాజును అభినందించారు. వైద్య శిబిరం నకు ముఖ్య అతిథులుగ సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డ్ డైరెక్టర్ ముగడ రాజారావు.అచ్యుత్ రావు, ఓమ్మి అప్పలరాజు.గాడి సత్యం .సారిపల్లి రాము, విక్రమ్ బాబు,మదుపాడ సన్యాసిరావు కృష?ంరాజు, మూది అప్పారావు,ఎస్.కె. కలిశా,సిహెచ్.ఆదినారాయణ రాజు,లింగం సత్యనారాయణ, బోయి శ్రీను, నాయుడు, సింహాద్రి శేఖర్, రంగాల మంగరాజు పచ్చిపాల శ్రీను, లింగబోతు అప్పారావు, ప్రేమ్ కుమార్, కిషోర్ కుమార్, కొల్లి ఎర్రాజీరావు,కర్రి రమేష్, వార్డు జనసేన నాయకులు మూది నాగరాజు, కుందూరి నగేష్, మరియు టిడిపిమహిళా నాయకురాలు కోడూరి జ్యోతిర్మయి, చందక లలిత, సీత,జనసేన వీర మహిళ రాజేశ్వరి, మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## మాజీ సీఎం పుట్టినరోజు సంబరాలు.




**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 21.పెన్ పవర్.**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి,పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిస్థితి రాజు,తో కలిసి చిన్న మేరంగి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నాడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ మేరకు పుష్ప శ్రీవాణి మాట్లాడుతూ.జగన్మోహన్ రెడ్డి ప్రజల మనిషి ఎల్లప్పుడూ ప్రజల క్షేమాన్ని కోరే వ్యక్తి అటువంటి నాయకుడు ఎల్లవేళలా సుఖసంతోషాలతో వందేల జీవించేలా మనందరం కోరుకోవాలని అన్నారు.అనంతరం పుట్టినరోజు సందరరేగా పేదలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**నర్సీపట్నం, పెన్ పవర్ (డిసెంబర్ 21) :** నర్సీపట్నంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో జన్మదినం సందరరేగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పెదబొడ్డేపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, సమన్వయకర్త బొడ్డేడు ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత తమ ప్రియతమ నేత జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ కార్యకర్తలు సమక్షంలో కేక్ కటింగ్ ను నిర్వహించారు. అనంతరం ఉమాశంకర్ గణేష్ రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. నాలుగు మండలాల నుండి రక్తదానం చేయడానికి పార్టీ కార్యకర్తలు పోటీపడ్డారు. ఈ సందరరేగా అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా అతి తక్కువ కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఇలా కార్యకర్తల సమక్షంలో ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ పార్టీ ఆవిరావేం నుండి అభిమాన నాయకుడు జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతి పుట్టినరోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు సహకరిస్తున్న నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చింతకాయల సన్యాసిపాత్రుడుతో కలిసి రక్తదానం చేస్తున్న కార్యకర్తలను పలకరించారు. వారితో ఫోటోలు దిగి వారిని ఉత్సాహపరిచారు. రాష్ట్ర యువజన విభాగం నాయకుడు చింతకాయల వరుణ్ (దొర), పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏకాదశి శివప్రసాద్ తో కలిపి ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పార్టీ నాయకులు విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లోనూ నాయకులు కేక్ కటింగ్ లు నిర్వహించారు.



## సిగినాపల్లి రంగురాళ్ల క్వారీ అక్రమ తవ్వకాలు ఆపాలి

* అటవీ శాఖ అధికారులను కోరిన టీడీపీ మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 21:**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని సిగినాపల్లి రంగురాళ్ల కొండపై జరుగుతున్న అక్రమ రంగురాళ్ల తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని, అటవీ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని గూడెం కొత్త వీధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు డిమాండ్ చేశారు.చింతపల్లి, నర్సీపట్నం ప్రాంతాలకు చెందిన కొందరు రంగురాళ్ల వ్యాపారులు ముఠాగా ఏర్పడి, రంగురాళ్ల ప్రాంతంలోని వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులను డబ్బు ఆశ చూపించి అక్రమ తవ్వకాలకు ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈ అక్రమ రంగురాళ్ల తవ్వకాల అంశాన్ని రాజకీయంగా మలిచేందుకు వైసీపీకి చెందిన కొందరు నేతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాసనసభాపతి అయ్యన్నపాత్రుడుపై అనవసర విమర్శలు చేస్తున్నారని కొండలరావు అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చింతపల్లి మండల జడ్పీటీసీ పోతురాజు బాలయ్య సహా ఇతర వైసీపీ నాయకులు ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.అక్రమ రంగురాళ్ల తవ్వకాలలో వైసీపీ నాయకులే కీలక పాత్ర పోషించారని, ఆ విషయాల నుంచి తప్పించుకోవడానికి ఉమ్మడి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలో ఇటువంటి అభివృద్ధి జరిగిందా అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను తప్పుదారి పట్టించి కేసులు పెట్టించేందుకు ఇలాంటి ఆరోపణలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.సిగినాపల్లి రంగురాళ్ల క్వారీ అక్రమ తవ్వకాలలో కీలక పాత్ర పోషించిన వైసీపీ నాయకులపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టం ముందు అందరూ సమానమే అన్న విషయాన్ని పోలీస్, అటవీ శాఖలు నిరూపించాలని కొండలరావు డిమాండ్ చేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 21.పెన్ పవర్.** చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ప్రభుత్వ విప్.మండల కేంద్రంలోని గ్రంథాలయం వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే పలువురు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రోత్సహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి బిడ్డ ఆరోగ్యానికి ఎంతో కీలకమని,పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులతో మాట్లాడిన ఎమ్మెల్యే పోలియో చుక్కల ఆవశ్యకతను గురించి వివరించి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.నిండు జీవితానికి రెండు చుక్కలు.అనే నినాదాన్ని గుర్తు చేస్తూ,పల్స్ పోలియో కార్యక్రమం కేవలం వైద్య కార్యక్రమమే కాకుండా దేశ భవిష్యత్తును కాపాడే ఒక సామాజిక బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ కెవిఎస్ పద్మావతి,ఎంపీడీవో ఐ వి లక్ష్మి,వైద్యులు బుద్దేశ్వరరావు,అభిలాష్,వైద్య సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు,నాయకులు రామారావు,చిన్న,రాజేష్, జానకి,రామారావు,హితీష్ కుమార్,మన్మధ,దొరబాబు,తదితరులు పాల్గొన్నారు.

## దామనపల్లి పంచాయతీ వికేంద్రీకరణతో అభివృద్ధి సాధ్యం

* ఇప్పటికింకా గ్రామసభ నిర్వహించకపోవటానికి గల కారణం ఏమిటి
* కట్టుపల్లి పెసా ఉపాధ్యక్షుడు చెర్రెకి బాలరాజు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 21:**గ్రామ పంచాయతీల వికేంద్రీకరణ అమలులోకి వస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కట్టుపల్లి పెసా ఉపాధ్యక్షుడు చెర్రెకి బాలరాజు అన్నారు. దామనపల్లి పంచాయతీని వికేంద్రీకరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయిలోనే నిర?యాలు తీసుకోవడం వల్ల ప్రజల భాగస్వామ్యం పెరుగుతుందని, ప్రజలు నేరుగా పాలనలో పాల్గొనే అవకాశం లభించి ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని చెప్పారు. స్థానిక సమస్యలపై గ్రామస్థాయి నాయకులకు స్పష్టమైన అవగాహన ఉండటంతో వాటికి త్వరితగతిన సరైన పరిష్కారాలు లభిస్తాయన్నారు.అధికారాలు గ్రామస్థాయికి వస్తే పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని, పనులు ఆలస్యం లేకుండా పూర్తవుతాయని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య వంటి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలయ్యే అవకాశముంటుందని తెలిపారు.

వికేంద్రీకరణ వల్ల బాధ్యతాయుత పాలన పెరుగుతుందని, ప్రజలు తమ పంచాయతీ ప్రతినిధులను నేరుగా ప్రశ్నించగలిగే పరిస్థితి ఏర్పడడంతో అవినీతి తగ్గే అవకాశముందని ఆయన అన్నారు. అలాగే గ్రామస్థాయి నాయకత్వం ఎదిగి, మహిళలు, వెనుకబడిన వర్గాలకు పాలనలో భాగస్వామ్యం కలుగుతుందని చెప్పారు.ప్రతి గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవచ్చని, ఒకే విధమైన పథకాలకు పరిమితం కాకుండా స్థానిక అవసరాలకు తగిన విధంగా పనులు చేపట్టవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో దామనపల్లి పంచాయతీ వికేంద్రీకరణపై ఇప్పటివరకు గ్రామసభ నిర్వహించకపోవడంపై కారణం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## చింతపల్లి మండలంలో పల్స్ పోలియో విజయవంతం


★ పల్స్ పోలియో కార్యక్రమంలో చింతపల్లి జడ్పిటిసి,ఎంపీపీ



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 21 :-** చింతపల్లిమండలంలో ఆదివారం పల్స్ పోలియో విజయవంతం కాగా చింతపల్లి స్థానిక ఏరియా ఆసుపత్రిలో చిన్నారులకు ఎంపిపి కోరాబు అనూష దేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైయస్సార్సీపి అధ్యక్షుడు పాంగిగణబాబు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈ సందరభేగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలు విధిగా వేయించాలని, పోలియో చుక్కలు వేయించడం వలన పిల్లలు ఎటువంటి అంగవైకల్యం లేకుండా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. దేశమంతా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా తాము చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం అద ృష్టంగా భావిస్తున్నామన్నారు. రెండు చుక్కలు నిండు జీవితానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నీలవేణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిపిటిలో గంజాయి రవాణాపై పెద్ద సక్సెస్‌ఫుల్ ఆపరేషన్

★ 6.77 కిలోల గంజాయి స్వాధీనం గోపాలపట్నం పోలీసులు





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 21 :** గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రామారావు నేత ృత్వంలో సిబ్బందితో కలిసి ఆదిత్య కాలేజ్ వెనుక స్మశాన వాటిక సమీపంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలో పెద్ద మొత్తంలో గంజాయి రవాణా అదుపులోకి తీసుకోబడింది. ఈ తనిఖీలో గుంటూరు జిల్లా సేత్తేనపల్లి చెందిన ముగ్గురు వ్యక్తులను గుర్తించారు. అందులో గంజీ వంశి, నీలం అనిల్, మేదరపల్లి ప్రవీణ్ వారి వద్ద మూడు బ్యాగులు ఉన్నాయని, వాటిని గుర్తించి, తనిఖీలు చెయ్యగా వాటిలో 6.770 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎల్ సన్యాసినాయుడుకి అప్పగించారు. తదుపరి విచారణలో, ఈ ముగ్గురు వ్యక్తులకు ఒడిషా రాష్ట్రంలోని గంజాయి సరఫరాదారులు ఉన్నట్టు తేలింది. లాలూ కేముందు, ఆసీస్ కోరా, సల్మాన్ ఫారిస్ టి.సి ఈ నిందితులందరిని కూడా అరెస్ట్ చేసి, రిమాండ్ కోసం గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచారు. గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఈ ఆపరేషన్ ప్రాంతంలో నిషేధిత మాదక పదార్థాల రవాణా నియంత్రణకు పెద్దగా సహాయపడింది. పోలీసులు ప్రజలను మాదక ద్రవ్యాల ప్రమాదాల నుండి రక్షించడానికి ముందుగానే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోలీసులు మరింత విచారణ కొనసాగిస్తున్నట్లు, ఇతర సంబంధిత నిందితులను గుర్తించడానికి ప్రయత్నిస్తున్నారు.

## జీకే వీధిలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 25**:అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు, జీకే వీధి మండల కేంద్రంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు.వేడుకల సందరభేగా జగన్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.మండల వైసీపీ అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ మరియు ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నో సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనతను గుర్తుచేశారు. హామీలలో చెప్పినవే కాకుండా, చెప్పని హామీలను కూడా నెరవేర్చిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి చెందినదని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, జగన్ మోహన్ రెడ్డి మరియు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు కు బహుమతి ఇవ్వడానికి ప్రతి ఒక్కరు క ృషి చేయాల్సిందని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి,వైసీపీ ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శులు వంతల చంటిబాబు, పాంగి చందర్ రావు,లక్కవరపు పేట సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ మొట్టడం సత్య నారాయణ,జీకే వీధి ఎంపీటీసీ కొర్ర రాజులమ్మ, రింతాడా ఎంపీటీసీ కిల్లో ఈశ్వరమ్మ, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామక ృష?,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్, రైతు విభాగం అధ్యక్షులు కంకిపాటి రామారావు మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ మజీద్,ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ

జీకే వీధి యూత్ అధ్యక్షులు కొర్ర బాబి,నాయకులు తగ్గి సంజీవ్, పోతురు గంగరాజు, బోయిన వెంకట్, కొర్ర రాంబాబు,కొర్ర నూకరాజు,కుమ్మరి రామలింగం, సాగిన సత్తి బాబు, కరణం గోపాల్ క ృష?, సోబోయి రామూర్తి, బూడిద గంగాధర్, కుమ్మరి రవి, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో శిబిరంలో పాల్గొన్న గంటా

**శాతం శాతం లక్ష్య సాధనకు వైద్య సిబ్బందికి సూచన**



**భిమిలి, పెన్ పవర్, డిసెంబర్ 21 :**జీవీఎంసీ 8వ వార్డులోని సాగర్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో శిబిరాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందరభేగా 5 ఏళ్ల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనం తరం ఆయన మాట్లాడుతూ, 2014 సంవత్స రం నుంచి దేశంలో పోలియో జాడ లేకపోయి నా, నిరంతర అప్రమత్తతతో ప్రతి ఏడాది పోలి యో చుక్కలు వేయడం ద్వారానే వ్యాధిని పూర్తి గా నిర్మూలించవచ్చని తెలిపారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంలో తల్లిదండ్రు ల పాత్ర అత్యంత కీలకమని, ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు చుక్కలు వేయించా లని ఆయన పిలుపునిచ్చారు.పల్స్ పోలియో కార్యక్రమంలో నూరు శాతం లక్ష్యాన్ని సాధించే దిశగా వైద్య సిబ్బంది సమన్వయంతో పని చే యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చా ర్జ్ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, స్థాని క కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, చెట్టిపల్లి గోపీ, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, ఎ.రాంబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. దసప ల్లా లేఅవుట్ పార్క్ అభివ ృద్ధికి ఆదేశాలు అనంతరం ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు దసపల్లా లేఅవుట్ పార్క్ పరిస్థితిని పరిశీలించారు. తుప్పలతో నిండిపోయి నిరు పయోగంగా మారిన పార్క్‌లో తక్షణమే జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని అధికారులను ఆదేశించా రు. చుట్టుపక్కల అపార్ట్మెంట్లు ఉన్న నేపథ్యంలో కాలనీ అసోసియేషన్ కూడా పార్క్ అభివ ృద్ధికి ముందుకు రావాలని కోరారు.పిల్లలు, వ ృద్ధులు వినియోగించుకునేలా ఆటవస్తువులు, వాకింగ్ ట్రాక్ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జోన్-2 పరిధిలోని పలు పార్కులు ఇదే దుస్థితిలో ఉన్నాయని నాయకులు ఫిర్యాదు చేయగా, అన్ని పార్కుల ప్రస్తుత పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.

అలాగే పార్క్‌లోపలుగా పారుతున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా డ్రెయిన్ ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు.

# ఎమ్మెల్యే పరామర్శ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 21:** తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట టీవీ9 రిపోర్టర్ కొల్లి రవి కిరణ్ తండ్రి కొల్లి లాజర్ ఇటీవల మ ృతి చెందారు. ఆదివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అశ్వరావుపేట నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మ ృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో జీలుగుమిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు పసుపులేటి రాము ఉన్నారు.

## వీరవరం సర్పంచ్ కు, ఎం.పి.పి తోట రవి పరామర్శ

**-స్క్రబ్ టైపస్ పురుగు కుట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న అంబటి బొజ్జమ్మ.**



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 21:** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం సర్పంచ్ అంబటి బొజ్జమ్మను కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, ఆదివారం పరామర్శించారు. అంబటి బొజ్జమ్మకు స్క్రబ్ టైపస్ అనే విష పురుగు కుట్టి అశ్రద్ధ చేయడంతో తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుంది. విషయం తెలుసుకున్న ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ ఆదివారం పరామర్శించి బొజ్జమ్మ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. బొజ్జమ్మ ఆరోగ్య పరిస్థితులపై అక్కడ ఉన్న వైద్య బ ృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందరభేగా ఎంపీపీ తోట రవి, తోట గాంధీ మాట్లాడుతూ స్క్రబ్ టైపస్ విష పురుగు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎవరికైనా స్క్రబ్ టైపు విషపురుగు కుట్టిన అనుమానం వస్తే తక్షణమే సమీప ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని కోరారు. స్క్రబ్ టైపస్ పురుగు పట్ల అశ్రద్ధ చేయవద్దని ప్రజలకు హితవు పలికారు.

## చిన్నారులు పోలియో వాక్సిన్ వేయించాల్సిన బాధ్యత తల్లితండ్రులదే



**ఏలూరు, డిసెంబర్ 21 పెన్ పవర్ :** తమ చిన్నారులు పోలియో వ్యాధి బారిన పడకుండా వాక్సిన్ వేయించాల్సిన బాధ్యత ప్రతీ తల్లితండ్రులపై ఉందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక జేవియర్ నగర్ లోని ఫిరంగులదిబ్బ లో ఆదివారం ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పోలియో వాక్సిన్ వేశారు. ఈ సందరభేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎక్కడా పోలియో కేసులు నమోదు కానప్పటికీ పక్క రాష్ట్రాలలో పోలియో కేసులు నమోదుకావడంతో మన రాష్ట్రంలో కూడా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21వ తేదీ నుండి 23 వ తేదీ వరకు ఏలూరు జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 5 సంవత్సరాల లోపు వయసు కలిగిన ప్రతీ చిన్నారికి పోలియో వాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5 సంవత్సరాలలోపు 2 లక్షల 4 మంది చిన్నారులు ఉన్నారని, వీరిలో గ్రామీణ ప్రాంతంలో లక్షా 49 వేల 470 మంది, పట్టణ ప్రాంతాలలో 29 వేల 827 మంది, గిరిజన ప్రాంతాలలో 20 వేల 707 మంది చిన్నారులు ఉన్నారన్నారు. వీరందరికీ వాక్సిన్ అందించేందుకు 1707 వ్యాక్సినేషన్ కేంద్రాలు , 72 మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రయాణంలో ఉన్న వారి సౌకర్యార్థం బస్సు స్టాండ్, రైల్వే స్టేషన్లలో కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. 21 వ తేదీన పల్స్ పోలియో కేంద్రాలలో పోలియో వాక్సిన్ వేయడం జరుగుతుందని, 22, 23 వ తేదీలలో ఇంటింటికీ వెళ్లి పోలియో వాక్సిన్ తీసుకోని చిన్నారులను గుర్తించి, వారికి వారి ఇంటివద్దే వాక్సిన్ అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు.ప్రతీ తల్లితండ్రులు తమ పిల్లలకు పోలియో వాక్సిన్ వేయించి, పోలియో బారిన పడకుండా కాపాడుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.జిల్లా డిఎంహెచ్ఓ డా.అమ ృతం, డెమో శ్రీనివాసరావు, పట్టణ ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి డా. ప్రగతి, వైద్య శాఖ సిబ్బంది మేకా శ్రీనివాసరావు, ప్రభ ృతులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 21 :** పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మించాలంటే ప్రతి తల్లి తండ్రి బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. ఆదివారం బర్రింకలపాడు గ్రామంలో పోలియో చుక్కలు ఆయన వేశారు. సందరభేగా మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, డిప్యూటీ డిఎంహెచ్ జె సురేష్, వైద్యాధికారి మణికంఠ, సిబ్బంది కే ప్రసాదు, ఎస్ మంగ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులుగా పాలడుగుల రామకృష



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 21:** జంగారెడ్డిగూడెం ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులుగా పాలడుగుల రామక ృష? ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జంగారెడ్డిగూడెంలో ధర్మన్న మెమోరియల్ హాల్ నందు ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా మొడియం ప్రసాదు, ఉపాధ్యక్షులుగా అందుగుల నానాజీ, కార్యదర్శి చేతికూరి నాగరాజు, ట్రెజరీ కంచర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎన్ బాలు తో పాటు 22 మంది సభ్యులు తో కూడిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జీలుగుమిల్లి ప్రెస్ క్లబ్ తరపున నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## రామకృష? మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం- 160 మందికి వైద్య సేవలు

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 21**: రామ క ృష? మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో స్థానిక సిరిగిందలపాడు లోని రామక ృష? మిషన్ గిరిజన సంచార వైద్యశాలలో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ క ృష? మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు , డాక్టర్ దాసరి ఉమా మహేష్ ,డాక్టర్ శ్రీనివాస్ రాయుడు పాల్గొని సుమార160 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు.అవసరం అయిన వారికి 55 మందికి రక్తపరీక్షలు,8 మందికి థైరాయిడ్ పరీక్షలు 4 ఇ.సి.జి లు ,6 గురికి ఎక్స్ రే లు, 4 ,మందికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు .రామ క ృష? మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని రామక ృష? మీషన్ క్యాంపు ఇన్చార్జి స్వామి లోకమయానందా కోరారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ వైద్యశిబిరంలో రామక్రిష? మిషన్ సిబ్బంధి , రామక్రిష? మిషన్ వైద్య సేవల సమన్వయ కర్త కానుమోను శ్రీనివాస్,వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు పాల్గొన్నారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com